RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి
ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :272 బుధవారం , జనవరి 28, 2025, పేజీలు -20 వెల :5/-

# నేటినుంచే మేడారం జాతర

## భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

### మొదలైన జాతర సందడి

### పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్‌ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతో పాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. 2

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

## తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో ప్రజల సమస్యలు తీరలేదు



- తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా -మిగతా2లో

# ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ..

- విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిన్న రాత్రి భట్టివిక్రమార్కతో మంత్రులు సమావేశం
- ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని భట్టివిక్రమార్క ప్రశ్న
- సీఎం అందుబాటులో లేనందున తనతో చర్చించేందుకు వచ్చారని స్పష్టీకరణ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉండగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నిన్న రాత్రి సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ భేటీపై మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని ఆయన ప్రశ్నించారు. -మిగతా2లో



# మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

2

## భక్తుల కోసం 4వేల ప్రత్యేక బస్సుల కేటాయింపు

మేడారం మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి 20 లక్షల మంది భక్తులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. 4వేల ఆర్టీసీ బస్సులను సిద్ధం

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

## రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
## కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
## పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని



రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. -మిగతా2లో



# రైతులకు అరకొర సాయం

## సకాలంలో చెల్లించని బోనస్ -ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి -కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు,పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను 2లో



2

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

- -ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- -ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- -16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- -నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- -31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- -వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- -షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

# తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

## అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్ మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి:తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.



ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు -మిగతా2లో


# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

## నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు
## పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

## నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం
## సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు

వివరాలు12లో



# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం
## ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ
## వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని -మిగతా2లో

# సీఎం లేకుండా మంత్రుల సమావేశంపై మహేశ్ గౌడ్ క్లారిటీ

## -సీఎం విదేశాల్లో ఉన్న సమయంలో పరిపాలన అంశాలపై మంత్రులు సమావేశం కావడంలో తప్పేమీ లేదన్న మహేశ్ కుమార్ గౌడ్
## -విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ అధిష్ఠానంతో సమగ్రంగా చర్చిస్తామని వెల్లడి
## -గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకతవకలపై తప్పనిసరిగా విచారణ జరగాలన్న మహేశ్ కుమార్ గౌడ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులతో సమావేశం నిర్వహించడంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ 2

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ..

-మొదటిపేజీ తరువాయి : ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రులు తనతో భేటీ కావడం సాధారణ విషయమేనని ఆయన స్పష్టం చేశారు. ఇది పాలనాపరమైన అంశాలపై జరిగిన సమావేశమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేనందున మంత్రులు ఉప ముఖ్యమంత్రిగా తనతో చర్చించేందుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ కలిసి ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం చర్చకు దారి తీసిందని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ, కొందరు పిచ్చివాళ్లు ఏవేవో మాట్లాడుతుంటారని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

## మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి :వరంగల్ రీజియన్‌లో 51 పాయింట్లను ఏర్పాటు చేసింది. హన్మకొండలో హయగ్రీవచారి మైదానం, వరంగల్‌లో పండ్ల మార్కెట్‌లో మేడారం బస్సు పాయింట్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ వినూత్న తరహాలో కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. 30మంది భక్తులు ఉంటే ఇంటికే ఆర్టీసీ బస్సును పంపిస్తుంది. ఇప్పటికే మేడారం ప్రసాదాన్ని(బెల్లం) భక్తులకు ఇంటికి చేర్చేందుకు ప్రత్యేకంగా కార్గో సర్వీసు ప్రారంభించింది. అలాగే బస్సు సౌకర్యాలు, చార్జీలు, రూట్ మ్యాప్ తదితర వివరాల కోసం ప్రత్యేకంగా మేడారం విత్ ఆర్టీసీ పేరుతో ఓ యాప్‌ను రూపొందించింది. గత జాతరలో 3491 బస్సుల ద్వారా 16.82 లక్షల మంది ప్రయాణికులను చేరవేయగా, ప్రస్తుతం 20లక్షల మంది భక్తులను తరలించనున్నారు. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలతో పాటు హైదరాబాద్ రీజియన్ నుంచి బస్సులను కేటాయించారు. మేడారంలో 50 ఎకరాల్లో తాత్కాలిక బస్టాండ్‌ను ఏర్పాటు చేసి 9 కిలోమీటర్ల పొడవుతో 50క్యూలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేసారి 20వేల మంది భక్తులకు వసతి కల్పించనున్నారు. ప్రయాణికుల నిరీక్షణ, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాల కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వెయ్యి బస్సుల పార్కింగ్ కోసం మేడారంతో పాటు కామారంలో సౌకర్యాలు కల్పించారు. 7వేల మంది డ్రైవర్లు, 1811 మంది కండక్టర్లు, 759 మంది భద్రతా సిబ్బం ది, 153 మంది అధికారులతో కలిసి మొత్తం 10,441 మంది ఉద్యోగులకు విధులు కేటాయించారు. ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు ఏర్పడకుండా పెట్రోలింగ్ పార్టీని సైతం నియమించారు.

## మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

-మొదటిపేజీ తరువాయి : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి : గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# నేటినుంచే మేడారం జాతర

-మొదటిపేజీ తరువాయి : ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

-మొదటిపేజీ తరువాయి :నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ. 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి : గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## రైతులకు అరకొర సాయం

-మొదటిపేజీ తరువాయి : ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు.కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు. అరకొరగా బోనస్ వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు. గడిచిన నాలుగు సీజన్‌లలో బోనస్ చెల్లించిన పరిస్థితులు అరకొరగానే ఉన్నాయి.రైతులంతా ఆశగా బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. క్వింటా సన్న వడ్లకు రూ.500 చొప్పున బోనస్ వస్తే తమకు లాభం జరుగుతుందని సంబర పడుతుంటే ప్రభుత్వం రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. అసంబద్ధమైన హామీలిచ్చి రైతులను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేమో పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది.ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్ధతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

-మొదటిపేజీ తరువాయి : నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు.ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

## సీఎం లేకుండా మంత్రుల సమావేశంపై మహేశ్ గౌడ్ క్లారిటీ

-మొదటిపేజీ తరువాయి : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులతో సమావేశం నిర్వహించడంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో పరిపాలన అంశాలపై మంత్రులు సమావేశం కావడంలో తప్పేమీ లేదని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి రాష్ట్ర పరిపాలన విషయమై సమావేశం నిర్వహించి ఉంటారని తాము భావిస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో పీసీసీ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ అధిష్ఠానంతో సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. అదే క్రమంలో బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకతవకలపై తప్పనిసరిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ నోటీసులు జారీ చేయాలని, ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలని కోరారు. కాంగ్రెస్‌లోకి కవిత రావడంపై గతంలోనే తన అభిప్రాయం స్పష్టం చేశానని, ఆమె తమ పార్టీలోకి అవసరం లేదన్న మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని తెలిపారు. హరీశ్‌రావు, కేటీఆర్ హయాంలో కొందరికి లబ్ధి చేకూర్చేందుకే కాంట్రాక్టులు కేటాయించారని ఆరోపించారు. ఈ విషయాన్ని కవితే స్వయంగా వెల్లడించారని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# చంద్రుగొండ గ్రామ అభివృద్ధి సమస్యలపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు వినతి

అశ్వరావుపేట ఆర్ సి , జనవరి 26, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ ని సోమవారం చంద్రుగొండ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు అవసరమైన రెండు రహదారులు మంజూరైన నేపథ్యంలో వాటిపై కల్వర్టులు నిర్మించాలని కోరుతూ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. అదేవిధంగా చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో గుర్రంగూడెం వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో తీవ్రంగా దెబ్బతిని ప్రజలకు ఇబ్బందికరంగా







మారిందని, అక్కడ డ్రైనేజీ సౌకర్యం లేక వర్షాకాలంలో మరింత సమస్యలు ఎదురవుతున్నాయని సర్పంచ్ ద్వారా లెటర్ ప్యాడ్ రూపంలో వినతిపత్రం సమర్పించారు. అలాగే ఎస్సీ కాలనీలో, దేవాలయాల వీధిలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందించారు. గుర్రంగూడెం వెళ్లే రహదారి ఇప్పటికే మంజూరైందని, దానికి అనుబంధంగా డ్రైనేజీ పనులు కూడా ఆమోదం పొందినట్లు తెలిపారు. మిగతా అభివృద్ధి పనులన్నింటికీ కూడా త్వరలోనే శాంక్షన్ ఆర్డర్లు తీసుకొచ్చి అమలు చేస్తానని మండల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 5 రోజులు బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 27

5 రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ రోజు కొత్తగూడెం పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి కె. శ్రీకాంత్, ప్రాంతీయ కార్యదర్శి, ఎస్?బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్, భవానీ శంకర్, కార్యదర్శి, ఎస్‌బీఐ యూనియన్, ఈ. శాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, టి సి సి బి ఈ ఏ వి. కృష్ణారావు, కార్యదర్శి, డీసీసీబీ, శ్రీకాంత్, కార్యదర్శి,






యూనియన్ బ్యాంక్ -- కొత్తగూడెం మాట్లాడారు. బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించి, పని--వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించేందుకు 5 రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరం అని వారు స్పష్టం చేశారు. ఇది ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్‌ను అమలు చేయాలని కోరారు.

# అర్బన్ కాలనీ లో అగ్నికి ఆహుతైన దుకాణం పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

-కాలనీలో పలు సమస్యలపై మాజీ మంత్రికి విన్నవించిన కాలనీ వాసులు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 27

అర్బన్ కాలనీ పరిస్థితి చూసిన జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ కాలనీని 2 వార్డులు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులకు అనుగుణంగా అర్బన్ కాలనిలో 2 వార్డులు ఏర్పాటు చేయాలని చెప్పాను అధికారులకు సైతం పలు సార్లు సూచించడం జరిగింది. అర్బన్ కాలనీ కౌన్సిలర్ ఇక్కడి ప్రతినిధి ఉంటే వారి సమస్యలు వారు పరిష్కరించుకుంటారు. అర్బన్ కాలనీ 520 లోకేషన్ దాదాపు 2 సంవత్సరాల క్రితం నుండి ఇక్కడ నివాసితులై ఉన్నారు.500 ల కుటుంబాలు అంటే 2000 ఓట్లు అన్నారు. అధికారులకు పలు సార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకోలేదు.నూకపల్లి అర్బన్ కాలనిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు.నివాసిత ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. డ్రైనేజీ సమస్య వీది దీపాల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. నూకపల్లి అర్బన్ కాలనీ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. కాలనీకి ఎన్ని రోజులకు ఒక్కసారి చెత్త బండి వస్తుంది ఎన్ని రోజులకు ఒక్కసారి డ్రైనేజీ తీస్తున్నారు అని అధికారులను అడిగారు. అర్బన్ కాలనీ పారిశుద్యం మున్సిపల్ బాధ్యత కాదా..అని అడిగారు, ఎప్పటి వరకు సమస్యను పరిష్కరిస్తారని అడిగారు. స్పందించిన అధికారులు వెంటనే సమస్య పరిష్కరిస్తామని జీవన్ రెడ్డికి అధికారులు తెలిపారు. నూకపల్లి అర్బన్ ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని అన్నారు.





# ఎమ్మెల్యే కూనంనేనిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ అధికారులు

కొత్తగూడెం, న్యూస్‌డెస్క్: జనవరి 27( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేనిని జిల్లా పోలీస్ శాఖకు చెందిన అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, కొత్తగూడెం--3 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఎమ్మెల్యేను కలిసి పూలభోకేను అందించి అభినందించారు. సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కూనంనేని సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడంలో, చట్టసువ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయడంలో శక్తివంచన లేకుండా కృషి చేయాలని అధికారులకు హితవు పలికారు. ప్రాంతంలో శాంతియుత





వాతావరణం కొనసాగేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే అభినందిస్తూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో ముగిసింది.

# శాంతి విలువలకు బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కూకట్‌పల్లి, జనవరి27:

ఆత్మచింతన, శాంతి, సేవాభావం, నైతిక విలువలను సమాజంలో పెంపొందించడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ విశేషమైన కృషి చేస్తోందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ సాయి నగర్?లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన "విశ్వ శాంతి భవనం" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ రూరల్ వింగ్ వైస్ చైర్మన్ డాక్టర్ బి.కె.రాజు భైజీతో కలిసి నూతన భవనంతో పాటు ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెపి.వివేకానంద్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చైతన్యం, మానవ విలువలు, శాంతి సందేశాన్ని సమాజానికి



విస్తృతంగా చేరవేసే లక్ష్యంతో ఈ భవనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనేక దశాబ్దాలుగా బ్రహ్మకుమారీస్ సంస్థ ఆత్మచింతన, ధ్యానం, నైతిక జీవన విధానాన్ని ప్రజలకు చేరవేస్తూ సమాజంలో శాంతి సౌహార్దాలను బలోపేతం చేస్తోందని తెలిపారు. "విశ్వ శాంతి భవనం" ద్వారా యువత, మహిళలు, సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహనతో పాటు సానుకూల జీవన దృక్పథం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి తోడ్పడిన బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు, సేవాదారులు, భక్తులను ఆయన



హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రావు రెడ్డి, బ్రహ్మకుమారీస్ ఇంచార్జి బి.కె.సరోజినీ, బి.కె.జ్యోతి, బి.కె.మంజు, బి.కె.మాధవి, బి.కె.సత్యనారాయణ, బి.కె.సుధాకర్, బి.కె.నాందేవ్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మార్చాలలో సయ్యద్ సుల్తాన్ అలీ షా ఉర్సు షరీఫ్(జాతర)

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 27



కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ సమీపంలో పల్లగుట్ట సయ్యద్ సుల్తాన్ అలీ షా బొఖారి రహమతుల్లా అలయ్ జాతర జనవరి 28 తేదీన నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు మొహమ్మద్ షకీల్ తెలిపారు, ప్రతి సంవత్సరం జనవరి 27 న గ్రామంనుండి "గంధం"తీస్తారు, గత కొన్ని సంవత్సరాలుగా క్రీ:శే డాక్టర్ సుల్తాన్ ఆధ్వర్యంలో ఉర్సు జాతర నిర్వహించేవారు. ఆయన మృతి చెందిన తర్వాత ఆయన వారసుడు మహమ్మద్ షకీల్ ఆధ్వర్యంలో ఉర్సు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇక్కడ ప్రశాంతత కోసం మరియు ప్రార్థనల కోసం భక్తులు తరచుగా వస్తుంటారు,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. కుల, మత బేధాలు లేకుండా భక్తులు ఇక్కడికి వచ్చి తమ కోరికలు నెరవేరాలని ప్రార్థిస్తారు. ముఖ్యంగా జాతర సందర్భంగా 28 తేదీన సాయంత్రం భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే ఉర్సు ఉత్సవాలు మరియు గంధోత్సవం చాలా వైభవంగా జరుగుతాయి.

# మృతురాలి కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం..

-కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)జనవరి 27



కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీలో నిన్న సాయంత్రం అనారోగ్యంతో జటోత్ కమ్లి మృతి చెందడంతో విషయాన్ని మైసిగండి గ్రామ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి ఎలాంటి స్థిరాస్తులు లేవని తెలుసుకుని నిరుపేద కుటుంబానికి చెందిన జటోత్ కమ్లి కుటుంబ సభ్యులకు అండగా నిలిచి అధైర్య పడొద్దని ఏలాంటి సహాయ సహకారాలు చేయడానికి తను ముందుంటానని మృతురాలి కుటుంబానికి భరోసా కలిగించి తమ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున వెంటనే మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి జటోత్ కమ్లి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, మాజీ ఎంపిటిసి సక్రి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి నాయక్, మాజీ వార్డు సభ్యులు పత్తి నాయక్, నాయకులు శీను,శివ,శీను,మల్లేష్ ,గోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మతిస్థిమితం లేని మహిళా అదృశ్యం

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి)జనవరి 27,



జహీరాబాద్ మండలం లోని బుచినెల్లి గ్రామానికి చెందినా నస్రీన్ తండ్రి ఖదీర్, వయస్సు 19 సంవత్సరాలు అను ఆమె చిన్నప్పటి నుండి మతిస్థిమితం లేకుండా,పిచ్చి పిచ్చి గా ప్రవర్తించేది.ఒక వారం క్రిందట, సుమారు సాయంత్రం 04:00 గంటల సమయంలో వారి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో నుండి వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు. గతంలో అదేవిధముగా రెండు సార్లు ఇలాగె ఇంట్లో నుండి వెళ్ళి పోయిందని తమ యొక్క తల్లిదండ్రులు చెప్పారు.అప్పుడు కూడా చిరగ్ పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, క్షేమముగా పట్టుకొని ఆమె యొక్క తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. మళ్ళీ ఒక వారం కిందట సోమవారం నాడు తన తండ్రి అయిన సత్వార్ ఖదీర్ గారి పిర్యాదు మేరకు చిరాగ్ పల్లి పోలిస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడమైనది అని చిరాగ్ పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి గారు అన్నారు. ఎవరికైనా తన యొక్క ఆచూకీ తెలిస్తే తప్పకుండ చిరాగ్ పల్లి పోలిసులకు తెలియచేయాలనీ తెలిపారు.

# ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ




తెలంగాణ పత్రిక జనవరి 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఏఎస్సై గా పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.వరంగల్ జిల్లా కు ఒకరు, మహబూబాబాద్ జిల్లా కు ముగ్గురు బదిలీపై వెళ్ళనున్నారు.పదోన్నతి పొందిన వారిలో...బి. వాస్య,సిహెచ్. శ్రీనివాస్ రావు, ఎస్.కెకరీముద్దిన్,పి. లక్ష్మి వున్నారు.

## వ్యవసాయ రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్న తెలంగాణ ప్రభుత్వం

**–దిక్సూచిగా నిలిచిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.**

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 27, తెలంగాణ పత్రిక.



రాష్ట్రంలో సాగు రంగానికి సరికొత్త దిశను చూపిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వినూత్న ప్రయోగంతో రైతులకు కొత్త ఆశలు నింపుతున్నారు. పామాయిల్ తోటల్లో సాధారణంగా వేయబడే వేరుశెనగ, మొక్కజొన్న వంటి అంతర పంటలకు పరిమితం కాకుండా, లాభదాయకమైన పసుపు సాగు కూడా విజయవంతంగా సాధ్యమని ఆయన నిరూపించారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో దమ్మపేట మండలం లింగాలపల్లిలోని తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్ తోటల మధ్య అంతర పంటగా పసుపును ప్రయోగాత్మకంగా సాగు చేసిన మంత్రి తాజాగా పసుపు దుంపలను స్వయంగా పరిశీలించారు. ఆశించినదానికంటే మెరుగైన దిగుబడి రావడంతో పాటు, దుంపలు గట్టిగా, నాణ్యంగా ఎదగడంతో ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణంగా ఈ ప్రాంతంలో పామాయిల్ మొక్కలు నాటిన మొదటి మూడు సంవత్సరాల వరకు రైతులు వేరుశెనగ, మొక్కజొన్న వంటి పంటలతో మాత్రమే అంతర సాగు చేస్తుంటారు. అయితే మార్కెట్?లో పసుపుకు ఉన్న గిరాకీని, లాభాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంత వాతావరణం అనుకూలమా కాదా అనే అంశాన్ని తెలుసుకోవడానికి మంత్రి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో పామాయిల్ పంటతో పాటు పసుపును అంతర పంటగా సాగు చేస్తే రైతులకు అదనంగా లక్షల రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశముందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పామాయిల్ పంట దీర్ఘకాలిక పెట్టుబడిగా ఉంటే, పసుపు తక్కువ కాలంలో మంచి లాభాలను అందించే పంటగా మారనుందని తెలిపారు. మంత్రి స్థాయిలో ఉండి కూడా రైతుల సమస్యలను అర్థం చేసుకుంటూ, స్వయంగా సాగు చేసి చూపడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ప్రయోగంగా కాకుండా, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పామాయిల్ తోటల్లో పసుపు అంతర సాగుకు మార్గదర్శకంగా నిలవనుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటన -- కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నాయకుల భారీ చేరిక



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 27, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజలకు దగ్గరగా ఉండే కాంగ్రెస్ పార్టీ పాలన, అభివృద్ధి దృక్పథం, సంక్షేమ కార్యక్రమాల అమలు పట్ల ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కొత్తగా చేరిన నాయకులు వెల్లడించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల కోసం, రైతుల కోసం, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. అశ్వారావుపేట అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది" అని స్పష్టం చేశారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధిపై మాట్లాడుతూ, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజలకు దగ్గరగా ఉండే విధానం, సమస్యలపై స్పందించే తీరే తమను ఆకట్టుకుందని తెలిపారు. ఆయన నాయకత్వంలో అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూపల్లి రమేష్, మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, నంద్రు రమేష్, జూపల్లి ప్రమోద్, ఫణి, కానూరి మోహన్ రావు, మిండ హరిబాబు, వెలుపుల సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

**–ప్రజలు కాంగ్రెస్ మోసాలపై విసిగిపోయారు : మఠం బిక్షపతి**

సదాశివపేట, జనవరి 27, (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ప్రజలు ఆ పార్టీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరని సదాశివపేట మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షకులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి తీవ్రంగా విమర్శించారు. సదాశివపేట పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఇప్పటివరకు అమలు కాలేదని, అలాంటి పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ సందర్భంగా సఫాన్ దేవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు హామీ ఇచ్చిన 5 లక్షల గ్యారెంటీ కార్డు ఒక్కరికీ కూడా ఇవ్వలేదని, మహిళలకు తులం బంగారం, రూ.2500 పెన్షన్ వంటి హామీలు కూడా అమలు కాలేదని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ హామీలు వినడానికి కూడా సిద్ధంగా లేరని అన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మొదటి విడతగా 8 మంది కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. మిగిలిన అభ్యర్థుల జాబితాను రేపు లేదా ఎల్లుండి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వస్తే ప్రజలు ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారని బిక్షపతి హెచ్చరించారు. గడప గడపకు బాకీ కార్డులు పంపిణీ చేస్తుండగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పూర్తిగా కోల్పోయిందని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్, మాజీ కౌన్సిలర్లు కలీం పటేల్, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంజయ్య, మాక్సూద్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ అక్బర్ హుస్సేన్, పార్టీ నాయకులు ఆత్మకూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రకటించిన బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు**

2వ వార్డు: పాండు నాయక్
5వ వార్డు: రజియా బేగం
6వ వార్డు: నాగుల విజయ్
10వ వార్డు: సాతాని శ్రీశైలం
15వ వార్డు: నాసిర్
17వ వార్డు: కమిల్ అన్సార్
20వ వార్డు: ఆకుల మంజుల శివకుమార్
22వ వార్డు: వడ్ల మహేశ్వరి వీరేశం

## కోట్లాది మంది భక్తులకు అతి చేరువలో అత్యవసర సేవలు
## బైక్ అంబులెన్స్ లతో పాటు మరో 24 అంబులెన్సు

**–ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్.**

ఏటూరునాగారం, ఐటిడిఏ (మేడారం) జనవరి27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

తెలంగాణ కుంభమేళా,గిరిజనుల జాతర సమ్మక్క సారక్క జాతర,తెలుగు రాష్ట్రాలే కాకుండా పక్క రాష్ట్రాలనుండి కోట్లాది మంది వచ్చి దర్శించుకునే వనదేవతల జాతర. ఎటు చూసినా జనమే,వాహనాల రద్దీ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భం, భక్తుల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా వైద్య సేవలను మరింత విస్తరించారు. ఇప్పటికే జాతర ప్రాంగణంలో సేవలందిస్తున్న 40 బైక్ అంబులెన్స్?లతో పాటు, ఈరోజు నుంచి మరో 24 అత్యవసర అంబులెన్స్ సేవలను వినియోగంలోకి తీసుకొచ్చినట్లు ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ తెలిపారు. భారీగా తరలివచ్చే భక్తుల దృష్ట్యా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించే విధంగా ఈ అంబులెన్స్?లను వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరించామని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు, అస్వస్థతలు వంటి సందర్భాల్లో ముందుగా బైక్ అంబులెన్స్?లు అక్కడికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి, అవసరమైతే పెద్ద అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మేడారం జాతరలో భక్తులు ఎవరైనా అస్వస్థతకు గురైనప్పుడు లేదా అత్యవసర వైద్య సహాయం అవసరమైనప్పుడు ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పాటి శివకుమార్ కోరారు.







## దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం





**–రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
**–దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం**
**–మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాశీగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి**

తెలంగాణ పత్రిక జనవరి 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మున్సిపల్ పీఠం

# బీఆర్ఎస్ 'సోషల్ ఇంజనీరింగ్'ను కాంగ్రెస్ అనుసరిస్తుందా

-గత ఎన్నికల్లో పెటిక సామాజిక వర్గానికి బీఆర్ఎస్ అండ
-కాంగ్రెస్ 'భరోసా'.. ఎవరి దారి ఎటు
-కోదాడ కాంగ్రెస్?లో కందుల చిక్కుముడి
-కాంగ్రెస్ 'ట్రబుల్ షూటర్'కు రిజర్వేషన్ సెగ
-కందుల కోటేశ్వరరావును పార్టీ కాపాడుకుంటుందా? వదులుకుంటుందా?
-గడ్డుకాలంలో కాంగ్రెస్?కు అండగా..
- ప్రలోభాలకు లొంగని 'కందుల
-నిబద్ధతకు తగిన గౌరవం దక్కుతుందా?

కోదాడ ;జనవరి 27( తెలంగాణ పత్రిక)

గత బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళగా ఉన్నప్పటికీ, రాజకీయ సమీకరణాల్లో భాగంగా పెటిక సామాజిక వర్గానికి చెందిన వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ కు ఆ పీఠాన్ని అప్పగించారు. రిజర్వేషన్ పరంగా సామాజికంగా బలంగా ఉన్నప్పటికీ, అప్పట్లో బీఆర్?ఎస్ నాయకత్వం పెటిక సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించి, ఆ వర్గ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడంలో సఫలమైంది. రాజకీయాల్లో సామాజిక సమీకరణాలు అత్యంత కీలకం. బీఆర్?ఎస్ హయాంలో పెరిక సామాజిక వర్గానికి దక్కిన గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందా? లేక కొత్త నాయకత్వానికి పెద్దపీట వేస్తుందా? అన్నది రాబోయే మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో తేలిపోనుంది.

## రిజర్వేషన్ల చిక్కుముడి:

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని చట్టం తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో, కోదాడ మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఏ విధంగా ఉండబోతుందనేది కీలకం. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకపోయినా, గతంలో బీఆర్?ఎస్ చేసినట్లుగా జనరల్ కోటాలో పెటిక నేతలకు అవకాశం ఇస్తారా? లేదా? అన్నదే పెద్ద చర్చ నియాంశంగా మారినది. కోదాడ మున్సిపల్ రాజకీయాలు ఇప్పుడు ఒక ఆసక్తికరమైన మలుపు తిరిగాయి. ముఖ్యంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్, టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మరియు 6వ వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు రాజకీయ భవిష్యత్తుపై పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిజర్వేషన్ల మార్పుతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు గల్లంతు కావడంతో, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తన 'ట్రబుల్ షూటర్'ను ఎలా కాపాడుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాజకీయాల్లో పదవులు ముఖ్యం కాదు, సిద్ధాంతం మరియు విధేయత ముఖ్యమని నిరూపించిన నేతల్లో కందుల కోటేశ్వరరావు ఒకరు. గత బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ వార్డు మెంబర్?గా గెలిచిన ఆయన, అధికార పార్టీ నుండి ఎన్నో ప్రలోభాలు ఎదురైనా తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్?ను వీడలేదు. కాంగ్రెస్ పార్టీ అత్యంత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సమయంలోనూ, అచంచలమైన విశ్వాసంతో పార్టీ జెండాను మోసిన పెరిక సామాజిక వర్గ నేతగా కాకుండా అన్ని సామాజిక వర్గాలలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రిజర్వేషన్ల మార్పు వల్ల వార్డు గల్లంతైన కోటేశ్వరరావు లాంటి సీనియర్ నేతకు, 4 వార్డు మెంబర్ స్థానాల స్థాయిలో ప్రాధాన్యతను కాంగ్రెస్ కొనసాగిస్తుందా? లేదా? అన్నది ఆ వర్గ ఓటర్లలో ఆయన సొంత అనుచరులలో ఆందోళన కలిగిస్తోంది.

## పెటిక సామాజిక వర్గ బలం - కోటేశ్వరరావు ప్రాబల్యం

కోదాడ మున్సిపాలిటీలో పెటిక సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఉంది. ఈ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతగా కందుల కోటేశ్వరరావుకు మంచి పట్టు ఉంది. గత ఎన్నికల్లో తన వార్డులోనే కాకుండా, పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆయన, కౌన్సిల్?లో ఫ్లోర్ లీడర్?గా అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొన్నారు. సామాజిక సమీకరణాల దృష్ట్యా పెటిక ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే కోటేశ్వరరావు లాంటి నేత అవసరం పార్టీకి ఎంతో ఉంది.

## నిబద్ధతకు నిలువుటద్దం

అప్పట్లో అధికార బీఆర్?ఎస్ పార్టీలోకి ఎందరో నేతలు క్యూ కట్టిన తరుణంలో, కోటేశ్వరరావు మాత్రం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్?గా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ వైస్ చైర్మన్ గా కౌన్సిల్ సమావేశాల్లో అధికార పక్షం తరుపున ప్రతిపక్షాలను తీరును ఎండగట్టడంలో ఆయన పోషించిన పాత్ర సామాన్యమైనది కాదు. కోదాడ మున్సిపల్ కౌన్సిల్?లో 6వ వార్డు కౌన్సిలర్?గా ప్రజల గొంతుకను వినిపిస్తూనే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు,పోరాడి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా ఎంపీ నిధులు అత్యధిక తెచ్చి వార్డుని కోదాడ మున్సిపాలిలో నెంబర్ వన్ స్థానంగా తీర్చిదిద్ది,పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించారు. కష్టాల్లో తోడున్న నేతను కాపాడుకోవడం ద్వారానే పార్టీ పట్ల ప్రజల్లో, కార్యకర్తల్లో విశ్వాసం పెరుగుతుంది" అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రిజర్వేషన్ గండం ఉన్నా, ఆయనకున్న సామాజిక వర్గ బలం మరియు రాజకీయ అనుభవాన్ని పార్టీ ఏ విధంగా వాడుకుంటుందో వేచి చూడాలి.

## పార్టీ కాపాడుకుంటుందా?:వదులుకుంటుందా?

ఒకవేళ కోటేశ్వరరావును పక్కన పెడితే, అది పెటిక సామాజిక వర్గంలో వ్యతిరేకతకు దారితీసే అవకాశం తీవ్రంగా పడుతుంది. ఇది రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకుపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. కొత్త రిజర్వేషన్ల ప్రకారం వేరే అభ్యర్థులకు



అవకాశం ఇస్తే, సీనియర్ నేత అయిన కోటేశ్వరరావు రాజకీయ భవిష్యత్తు ఏమిటి? ఆయన సేవలను పార్టీ ఎలా వినియోగించుకుంటుంది?

## అధిష్టానం వ్యూహం ఏమిటి?:

కోదాడ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం కోటేశ్వరరావును వేరే వార్డు నుండి బరిలోకి దింపుతుందా? లేదా ఆయన సామాజిక వర్గ బలాన్ని దృష్టిలో ఉంచుకుని గౌరవప్రదమైన ఇతర బాధ్యతలు అప్పగిస్తుందా? అన్నది వేచి చూడాలి. "పార్టీ కోసం కష్టపడిన నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత అధిష్టానంపై ఉంది" అని ఆయన అనుచరవర్గం గట్టిగా వినిపిస్తోంది.

## పెటిక సామాజిక వర్గ ఆశలు:

బీఆర్?ఎస్ తరహాలోనే, రిజర్వేషన్లతో సంబంధం లేకుండా జనరల్ స్థానాల్లో కూడా తమ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పెద్దపీట వేయాలని పెటిక నేతలు కోరుతున్నారు. కోదాడలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న తమను విస్మరిస్తే, ఎన్నికల ఫలితాలపై ప్రభావం పడే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు. రాజకీయాల్లో సామాజిక వర్గ సమీకరణాలు అత్యంత కీలకం. కోదాడలో పెటిక సామాజిక వర్గ ఓట్లు పార్టీ గెలుపోటములను శాసిస్తాయి. ఈ తరుణంలో కందుల కోటేశ్వరరావు వంటి నిబద్ధత గల నేతను కాంగ్రెస్ పార్టీ ఎలా దరిచేర్చుకుంటుందో, బీఆర్?ఎస్ హయాంలో దక్కిన 4 వార్డులు మరియు చైర్మన్ పీఠం స్థాయి ప్రాధాన్యతను కాంగ్రెస్ అందిస్తేనే, ఆ సామాజిక వర్గం పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కందుల కోటేశ్వరరావు, ఇంకా వివిధ వార్డులలో పెటిక సామాజిక ప్రాబల్యం ఉన్నటువంటి నేతలకు కాంగ్రెస్ ఇచ్చే స్థానమే ఆ పార్టీ చిత్తశుద్ధికి గీటురాయి కానుంది. ర్వేషన్ల గండం నుండి ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ఎలా గట్టెక్కిస్తుందో చూడాలి.

# మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల అందజేత





-ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ హాజరు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముస్లిం మైనార్టీ మహిళల ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట మండలాల లోని ముస్లిం మైనారిటీ మహిళలకు 99 కుట్టు మిషన్?ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంభీరావుపేట తన స్వంత గ్రామమని తాను ఇక్కడే పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు గంభీరావుపేట అభివృద్ధి చేసేందుకు తనవంతు బాధ్యతగా పుట్టిన ఋణం తీర్చుకుంటానని చెప్పారు రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని గ్రామ పంచాయతీ పాలక వర్గాలు ప్రజా ప్రతినిధులు అన్ని పార్టీల నాయకులకు పిలుపునిచ్చారు ఎవరైనా ఏ వర్గానికి పార్టీలకు చెందిన వారైనా సహాయం కోసం తనను సంప్రదిస్తే తక్షణమే సహాయం అందిస్తానని స్పష్టం చేశారు ఎస్సీ ఎస్టీ మత్స్యకారులు సహా కార్పొరేషన్?లకు సంబంధించిన అవసరాలు ఉంటే కూడా సంప్రదిస్తే మార్గదర్శనం చేస్తానని తెలిపారు గతంలో గంభీరావుపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు కు తన వంతు కృషి చేశానని ఆ తరువాత కేజీ టు పీజీ విద్యాసంస్థలు మన మండలంలో ఏర్పడినట్లు గుర్తు చేశారు స్థానికుల కోరిక మేరకు మరిన్ని వృత్తి విద్యా సంస్థలను తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు ఇటీవల స్థానిక ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి విజ్ఞప్తి పై పెద్దమ్మ స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్?ప్రెస్ బస్సుల స్టాప్ ఏర్పాటుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే స్టాప్ ఏర్పాటు చేస్తామని అలాగే మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షురాలు భారతి గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ వార్డు మెంబర్లు మండల నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

## నర్సరీ మొక్కల పెంపకం పనులను ప్రారంభించిన సర్పంచ్ మందుల నాగయ్య.

కోదాడ : జనవరి 27 (తెలంగాణ పత్రిక)



నర్సరీలో మొక్కల పెంపకానికి శ్రీకారం మంగళవారం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీ లో మొక్కలు పెంపకానికి బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ మందుల నాగయ్య , ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షం, సీఎం శీను, మాదాసి నాగరాజు, దారా ప్రేమ్చంద్, పులి, ఇస్సాకు, కలకొండ కరుణాకర్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

ఇల్లంతకుంట, జనవరి 27 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట గ్రామానికి చెందిన గడ్డం సింహాద్రి తండ్రి గడ్డం పర్శరాములు ఇటీవల మృతి చెందగా, గ్రామ సర్పంచ్ ఎం. రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి .10, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. .ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు సర్పంచ్ ఎం. రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, అంతటి శ్రీకాంత్?తో పాటు గ్రామస్తులు కొట్టె వెంకన్న, అశోక్, తిరుపతి, శ్రీను, ధనుంజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.


## బస్టాండ్ వద్ద డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలి

ఇల్లంతకుంట జనవరి 27 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం రహీంఖాన్?పేట గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కాల్వ సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. బస్టాండ్ వద్ద డ్రైనేజీ నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగునీరు రోడ్డుపైకి రావడం వల్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్మించిన డ్రైనేజీ కాల్వ ఏ విధంగా ఉన్నదో అదే నమూనాలో పటిష్టంగా పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్యపై గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ముస్తాబవుతున్న వెంకటరావుపేట లక్ష్మీనరసింహస్వామి





మల్లాపూర్ జనవరి 27 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారు అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్నారు ఫిబ్రవరి 1 స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి ఆనందం మరియు ఆలయ కమిటీ చైర్మన్ తోట తిరుపతి,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సిరిపురం గంగాధర్, జాల రాజిరెడ్డి, గుగ్గిళ్ళ గంగరాజశీ, గుడుగుల శ్రీనివాస్, బోండ్ల వెంకటి, జోగుల బాలరాజు, మోహన్, కత్తి శ్రీనివాస్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, తోట రాజ రెడ్డి మరియు, ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం

-కన్నుల పండుగ మల్లన్న స్వామి జాతర.
-మల్లన్న స్వామి,ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి.
-మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి.





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 జనవరి

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మల్లన్న గుట్ట వద్ద మల్లన్న స్వామి జాతర మరియు ఎల్లమ్మ తల్లి కళ్యాణం యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి, నాయకులతో కలసి ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్లన్న స్వామి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. రామాయంపేట ప్రజలపై మల్లన్న స్వామి, ఎల్లమ్మ తల్లి దయ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. వర్షాలు బాగా పడి రైతులు కూడా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మల్లన్న స్వామి ఆలయానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఘనంగా మల్లన్న స్వామి జాతర, ఎల్లమ్మ తల్లి కళ్యాణం నిర్వహిస్తున్న యాదవ సంఘం నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె.జితేందర్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ పుట్టి.విజయలక్ష్మి, తాజా మాజీ పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం,మాజీ సర్పంచ్ ప్రభావతి,నాయకులు పుట్టి. యాదగిరి, కృష్ణ గౌడ్, నర్సారెడ్డి, రామాయంపేట పట్టణ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 27 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీ, మయూరి నగర్ కాలనీలలో రూ. 3. 50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మరియు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున నగర్ కాలనీలో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్?పై రెండో అంతస్తు నిర్మాణం, రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో యూజీడీ పనులకు మల్లికార్జున నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మయూరి నగర్ కాలనీలో కాలనీ అసోసియేషన్ మరియు సీనియర్ సిటిజన్స్ భవనంపై మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, డీఈ వెంకట రమణ, ఏఈ శివ, మల్లికార్జున నగర్ కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, మయూరి నగర్ అధ్యక్షులు మాధవ రెడ్డి, విఠల్, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలి

-ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 27:

కార్మికళకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పారిశ్రామిక వివాదాల చట్టం--1947లోని సెక్షన్ 22(1) నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సమ్మెకు సంబంధించి నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షబ్బీర్ అలీకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, 2025 నవంబర్ 21న జారీ చేసిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలుకు సంబంధించిన నోటిఫికేషన్?ను తక్షణమే రద్దు చేసి, వాటి స్థానంలో ఉన్న 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వేతనాల కోడ్--2019, పారిశ్రామిక సంబంధాల కోడ్--2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్--2020, సామాజిక భద్రత కోడ్--2020ల ద్వారా కార్మికులు పోరాటాలతో సాధించుకున్న హక్కులు హరించబడుతున్నాయని ఆరోపించారు. ఈ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న జరగనున్న సమ్మెను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశీ. యాదయ్య, బక్క మల్లేష్, పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి





-పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలి
-నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలి
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 27 జనవరి

మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, తాహాసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలన్నారు. నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలనీ, జిల్లా లో మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పూర్తి అయిందని,తూప్రాన్ లో 16 వార్డు లకు గాను ,32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 150 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు.ఈ మున్సిపల్ ఎన్నికల యొక్క నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహనపెంపొందించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# సదాశివపేట మున్సిపల్ పరిధిలో దొంగ ఓట్లు తొలగించాలి

-స్థానికేతర ఓటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: కాంగ్రెస్ నేతల డిమాండ్

సదాశివపేట, జనవరి 27, (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపల్ పరిధిలో స్థానికేతర వ్యక్తులు పెద్ద సంఖ్యలో ఓటర్ జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాజాగా విడుదలైన ఓటర్ జాబితాలో భారీగా దొంగ ఓట్లు నమోదైనట్లు వారు ఆరోపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఇతర గ్రామాలు, ప్రాంతాలకు చెందిన వ్యక్తులు సదాశివపేట మున్సిపల్ ఓటర్ జాబితాలో అక్రమంగా పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ దొంగ ఓట్ల కారణంగా స్థానికుల హక్కులు హరించబడే ప్రమాదం ఉందని, ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

వార్డ్?ల వారీగా పరిశీలిస్తే
వార్డ్ నెంబర్ 4 -- 650
వార్డ్ నెంబర్ 6 -- 400
వార్డ్ నెంబర్ 8 -- 80
వార్డ్ నెంబర్ 10 -- 50
వార్డ్ నెంబర్ 11 -- 250
వార్డ్ నెంబర్ 14 -- 60
వార్డ్ నెంబర్ 15 -- 100
వార్డ్ నెంబర్ 16 -- 90
వార్డ్ నెంబర్ 17 -- 30
వార్డ్ నెంబర్ 18 -- 40
వార్డ్ నెంబర్ 19 -- 28
వార్డ్ నెంబర్ 20 -- 19
వార్డ్ నెంబర్ 21 -- 88
వార్డ్ నెంబర్ 22 -- 120
వార్డ్ నెంబర్ 23 -- 70
వార్డ్ నెంబర్ 24 -- 250
వార్డ్ నెంబర్ 26 -- 40

ఈ విధంగా పలు వార్డుల్లో అనుమానాస్పద ఓట్లు ఉన్నాయని వివరించారు.
సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి దొంగ ఓట్లను తొలగించడంతో పాటు అక్రమంగా నమోదు చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఇది అత్యవసరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర, గుండు రవి, నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, రాయపాడు రమేష్, బిట్ల ప్రేమ్ కుమార్, భరత్, రహమత్, తన్వీర్, వాజీద్, మజీద్, మోహిస్ తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్ పై కార్యశాల

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 27 తెలంగాణ పత్రిక

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగపూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలాకాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు. హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని



తెలియజేశారు.

# రాయసముద్రం చెరువులో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 27 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ విజ్ఞప్తి మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ వద్ద ఉన్న రాయసముద్రం చెరువును పరిశీలించారు. రాయసముద్రం చెరువు అభివృద్ధికి హెచ్ఎండిఎ ద్వారా సుమారు రూ.10 కోట్లతో సుందరీకరణ పనులు, జీహెచ్ఎంసీ ద్వారా రూ.2.50 కోట్లతో చెరువులోకి మురుగు నీరు మళ్లింపు పనులకు నిధులు మంజూరు అయినప్పటికీ భెల్ సంస్థ అడ్డంకులు సృష్టిస్తున్న విషయాన్ని ఇటీవల హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ నేపథ్యంలో కమిషనర్ రంగనాథ్ అన్ని శాఖల అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ పర్యటనలో కాలనీ అధ్యక్షులు మల్ల రెడ్డి, హైడ్రా అధికారులు, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, హెచ్ఎండిఎ ఎస్ఈ రజిత, డీఈ రంజిత్, ఇరిగేషన్ విభాగ డీఈ రాజశేఖర్,



తహసీల్దార్ సరస్వతి, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డీఈ వెంకటరమణ, లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగనాథ్, జీహెచ్ఎంసీ ఏసీపీ పవన్, భెల్ ఏజీఎం సూరన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చెరువు చుట్టూ పర్యటించిన కమిషనర్ రంగనాథ్ తూములు, నాలాలు, మురుగు నీటి డైవర్షన్ జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తే భెల్ యాజమాన్యంతో పాటు పరిసర కాలనీల ప్రజలకు కూడా మేలు జరుగుతుందని అధికారులకు



సూచించారు. అభివృద్ధి పనులకు ఎలాంటి అడ్డంకులు సృష్టించినా సంబంధిత వారిపై కేసులు తప్పవని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు. ఈ సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి హైడ్రా ద్వారా పూర్తి స్థాయిలో పరిష్కరించి, చెరువును మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడేలా రాయసముద్రం చెరువును మినీ ట్యాంక్?బండ్?గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

# చట్ట ఉల్లంఘన తగదు

# ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ అర్షియా సేథి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 27 తెలంగాణ పత్రిక

చట్టాలను మనం గౌరవిస్తే, అవి మనకు చట్టపరమైన రక్షణలను కల్పిస్తాయని, చట్ట ఉల్లంఘన తగదని ఫుల్ బ్రైట్ ఫెలో (రెండుసార్లు), విద్యావేత్త, కేఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్ మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ అర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు విభాగం ఆధ్వర్యంలో 'మౌనాన్ని వీడడం: నేటి భారతదేశంలో కళలు, చట్టం' అనే అంశంపై ఆమె మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ సేథీ మేథో సంపత్తి హక్కుల (ఐపీఆర్) గురించి సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ముఖ్యంగా సాహిత్య, సంగీత రచనలలో కాపీరైట్, భౌగోళిక సూచనలు (జీఐ), సంబంధిత మినహాయింపులపై దృష్టి సారించి, అనేక చారిత్రాత్మక న్యాయ కేసుల ద్వారా తన వాదనలను వినిపించారు. ఐపీఆర్ అనేవి పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళా రంగాలలో మేథో కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయ్యే సృజనలను రక్షించే చట్టపరమైన హక్కులని ఆమె వివరించారు. ఉద్యోగ కల్పన, ఆదాయ సృష్టి, ఆర్థిక



వృద్ధిలో వాటి కీలక పాత్రను ఆమె విశదీకరించారు. డాక్టర్ సేథీ కాపీరైట్, ట్రేడ్ మార్కులు, సాహిత్య దొంగతనం, పైరసీ వంటి మేథో సంపత్తి హక్కుల ముఖ్య రూపాలను వివరించారు. అలాగే, ప్రింట్, కొత్త మీడియా, కళలు, ప్రసార మాధ్యమాలు, చలనచిత్రాలు, నాటక కళలు, సంగీతం వంటి రంగాలను సృజిస్తూ, 1957 కాపీరైట్ చట్టం, దాని 2012 సవరణల గురించి చెప్పారు. కాపీరైట్ ను 'హక్కుల సమూహం'గా ఆమె అభిర్ణించారు. ప్రచురించిన, ప్రచురించని అసలైన రచనలకు ఇది వర్తిస్తుందని, ఇందులో సానుకూల, ప్రతికూల హక్కులుంటాయని చెప్పారు. కష్టం, సృజనాత్మకత



సూత్రాలతో పాటు వాస్తవికత యొక్క పరీక్షలను ఆమె వివరించారు. కళా సంప్రదాయాలలో గురువుల హక్కులను, రచనలు గౌరవం పొందుతున్నప్పటికీ, ఏ వ్యక్తి కూడా ఒక కళారూపంపై గుత్తాధిపత్యాన్ని హక్కును కోరలేరని డాక్టర్ సేథీ స్పష్టీకరించారు. కాపీరైట్ కు మినహాయింపులను వివరిస్తూ, కళాకారుల నైతిక హక్కులు, క్రియేటివ్ కామన్స్, సక్రమ వినియోగం, కాపీరైట్ గడువు తీరిపోవడం వంటి అంశాలను డాక్టర్ సేథీ చర్చించారు. తొలుత, కార్యక్రమ సమన్వయకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి, సభికులకు పరిచయం చేశారు. లలిత, ప్రదర్శన కళల విభాగానికి చెందిన డాక్టర్ లలిత సింధూరి, డాక్టర్ ఆదిశేషయ్య అతిథిని జ్ఞాపికతో సత్కరించారు.

# అగ్రంపాడు జాతరకు అంతా సిద్ధం

-నేడు సారలమ్మ గద్దెకు రాక

-కొలువుదీరనున్న వనదేవతలు

- ప్రారంభమైన మినీ మేడారం జాతర

ఆత్మకూర్: జనవరి 27, (తెలంగాణ పత్రిక):

మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని అగ్రంపాడు సమ్మక్క--సారలమ్మ జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ మహా జాతర మూడు రోజులపాటు భక్తులకు దర్శనమివ్వనుంది. నేడు సాయంత్రం సారలమ్మ (బిడ్డ)ను గద్దెకు తీసుకువచ్చేందుకు పూజారులు, జాతర పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. శివశక్తుల పూనకాల నడుమ, పసుపు--కుంకుమలు, కొబ్బరికాయలు, నిలువెత్తు బంగారంతో అమ్మవార్లను గద్దెకు చేర్చే ఘట్టం భక్తులను పరవశింపజేయనుంది. భక్తుల కొంగు బంగారమైన



సమ్మక్క--సారలమ్మలను దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలు, జిల్లాల నుంచి లక్షలాది భక్తులు అగ్రంపాడుకు తరలివస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు, విడిది ప్రదేశాలు, తలనీలాలు సమర్పించే వేదికలు తదితర సౌకర్యాలను అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చారు. జాతర నిర్వహణలో భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సీఐ సంతోష్ ఆధ్వర్యంలో



పటిష్టమైన పోలీస్ బందోబస్తు, లైటింగ్, పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. జాతర పాలకవర్గం సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నేటితో మహా జాతర ప్రధాన ఘట్టం ప్రారంభమై, శనివారం అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అగ్రంపాడు మరోసారి ఆధ్యాత్మిక వెలుగులతో వెలిగిపోతోంది.

# అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

-ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

ఆత్మకూరు: జనవరి 27, (తెలంగాణ పత్రిక):

అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఆయన, అనంతరం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. భక్తుల



రాకపోకలు, తాగునీరు, వైద్య, పారిశుధ్య, విద్యుత్ సదుపాయాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జాతరను శాంతియుతంగా



నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.

# క్రీడలు యువతలో స్ఫూర్తిని పెంపొందిస్తాయి

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్




మల్లాపూర్ జనవరి 27 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎం పి ఎల్-4 క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఫైనల్ మ్యాచ్?లో పోటీపడి విజయం సాధించిన విన్నర్ టీమ్, అలాగే ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచిన రన్నర్-అప్ టీమ్?లకు ఎమ్మెల్యే సంజయ్ బహుమతులు అందజేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేలా విన్నర్ మరియు రన్నర్-అప్ టీమ్?లకు ప్రైజ్ మనీని స్వయంగా స్పాన్సర్ చేసి క్రీడాప్రోత్సాహానికి తన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొంటూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు రావాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:

-జిల్లా కలెక్టర్ అభిలాష






నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 27 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో శంకర్, డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 జనవరి



ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా , పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిందని

**నోటిఫికేషన్ విడుదల:**

28-01-2026 నామినేషన్ల స్వీకరణ: 28.-01-2026 నామినేషన్ల దాఖలుకు చివరి తేది:30-01-2026 నామినేషన్ల పరిశీలన:31-01-2026 నామినేషన్లపై అభ్యంతరాలు:01-02-2026 అభ్యంతరాలపై పరిష్కారం:02-02-2026 నామినేషన్ల ఉపసంహరణ గడువు:03.02-2026 బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల:03-02-2026 పోలింగ్:11-02-2026 రీపోలింగ్-12-02-2026 కౌంటింగ్:13-02-2026 (ఉదయం 8 గంటల నుండి ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ కౌన్సిలర్ గా అవార్డు అందుకున్న బొంతుపల్లి వాసి సదానంద చారి..

వీణవంక ప్రతినిధి, జనవరి 27( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన సదానంద చారి ఉత్తమ కౌన్సిలర్ గా ఎంపికై, జిల్లా గణతంత్ర వేడుకలలో డిఎంహెచ్ఓ చేతుల మీదుగా అవార్డును పొందారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం రోజున జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎం సదానంద చారి కి నిబద్ధతతో రెండు దశాబ్దాలకు పైగా కౌన్సెలింగ్ ద్వారా గోగులకు తన సేవలను అందించినందుకు గాను, తన సేవలను గుర్తించి, ఉత్తమ ప్రతిభ కనబరిచినందు కు గాను, సదానంద చారి కి జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ కౌన్సిలర్ గా అవార్డు, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిఎం డి యం, హెచ్ ఓ డాక్టర్ సుధ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నరేందర్, జిల్లా సూపర్వైజర్ పి ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పెద్దగూడూరు/కొత్తగూడ/ గంగారం:- జనవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని కోబల్ తండ గ్రామ పరిధిలోని, లైన్ తండా గ్రామంలో మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో లైన్ తండా గ్రామానికి చెందిన, బానోత్ సరిత కు ముప్పైఆరు వేల రూపాయల సీఎం ఆర్ ఎఫ్. చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ బానోత్ సునీత శ్రీను, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ స్వామి, కాంగ్రెస్ యువజన నాయకుడు తేజావత్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బోడ బిచ్చ, ఆర్ఎంపి బానోతు యాకు, వార్డు మెంబర్ బాదావత్ జ్యోతి జవహర్లాల్, తేజవత్ ఈరమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సదరం శిభిరాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 27, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్?లో ఫిబ్రవరి 2026 నెలలో సదరం శిభిరాలు నిర్వహించబడతాయి. ఈ శిభిరాలు వివిధ విభాగాలకు సంబంధించి నిర్వహించబడతాయి.

- ఆర్తో విభాగం: ఫిబ్రవరి 5 మరియు 6 తేదీల్లో
- మానసిక విభాగం: ఫిబ్రవరి 5 తేదీ
- కంటిచూపు విభాగం: ఫిబ్రవరి 9 తేదీ
- జనరల్ విభాగం: ఫిబ్రవరి 12 తేదీ
- వినికిడి విభాగం: ఫిబ్రవరి 12 తేదీ

సదరం శిభిరానికి హాజరయ్యే దివ్యాంగులు తప్పనిసరిగా సంబంధిత మెడికల్ డాక్యుమెంట్లు, ఎక్స్-రే, ఖణ×ణ అప్లికేషన్ ఫారమ్, ఆధార్ కార్డ్, పాస్?పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్?లను తమ వెంట తీసుకుని రావాలి. ఉదయం 9 గంటలకు శిభిరానికి హాజరు కావాలి.

## పూనుగొండ్ల నుండి మేడారం బయలుదేరిన వరుడు పగిడిద్దరాజు





**-పూనుగొండ్ల గ్రామంలో డోలుల, వాయిద్యాల మధ్య శివసత్తులతో సాగిన శోభాయాత్ర**

**-శోభయాత్రలో పాల్గొన్న మంత్రి ధనసరి సీతక్క, పెనక వంశీయులు, భక్తులు**

**-పగిడిద్ద రాజు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క**

**-మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికిన పూనుగుండ్ల గ్రామస్తులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 27. తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన, మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో తొలి ఘట్టానికి సమయం ఆసన్నమైంది. వనదేవతల జాతర ప్రారంభానికి సంకేతంగా సమ్మక్క భర్త పగిడిద్దరాజు మేడారం గద్దెనెక్కేందుకు ముస్తాబయ్యారు. మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం పూనుగొండ్ల గ్రామంలో పగిడిద్దరాజును సంప్రదాయబద్ధంగా వరుడిగా అలంకరించేందుకు పెనక వంశీయులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మహాజాతర సందర్భం గా పగిడిద్దరాజును పూనుగొండ్ల నుండి, అటవీ మార్గం గుండా కాలినడకన మేడారం తరలించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో వారం రోజుల ముందు నుంచే గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పగిడిద్ద రాజు ఆలయానికి రంగులు వేసి, గద్దెను సుందరంగా



అలంకరించారు. ఇళ్ల ముందు ముగ్గులు, తోరణాలతో గ్రామం నిండా భక్తి పరిమళం వెల్లివిరుస్తోంది. పెళ్లి కుమారుడిగా పగిడిద్దరాజు పెనక వంశీయుల సంప్రదాయం ప్రకారం, ఈ నెల 27న మంగళవారం రోజున పగిడిద్దరాజు ను పెళ్లికుమారుడిగా ముస్తాబు చేస్తారు. పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, వెదురు ప్రతిమ రూపంలో స్వామివారిని పడిగెపై ఉంచి మేడారానికి బయలుదేరుతారు. 27వ తారీకు మంగళవారం బయలుదేరిన పగిడిద్దరాజు, 28వ తారీకు సాయంత్రం 6:00 గంటల వరకు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెలకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలోనే సన్నాయి వాయిద్యాల, మేళతాళాలతో, కరతారాల మధ్యన ఉవ్వెత్తున మేడారం జాతర అత్యంత అద్భుతంగా ప్రారంభమవుతుందని మంత్రి సీతక్క అన్నారు. మేడారం జాతర తరహాలోనే పూనుగొండ్ల పగిడిద్దరాజు దేవాలయం పరిసర ప్రాంతాల్లో, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గిరిజనాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు.

## చెస్ బోర్డుల పంపిణీతో విద్యార్థుల మేధస్సు వికాసానికి బాటలు

**-ఎన్,ఆర్,ఐ సుధీర్ కోదాటి సేవలు అభినందనీయం**

భిక్కనూరు,జనవరి 27(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 1:20 ప్రాతిపదికన చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమం, భిక్కనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది, చెస్ క్లబ్ ఫౌండర్ మరియు చైర్మన్, ఎన్,ఆర్,ఐ. సుధీర్ కోదాటి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యారంగానికి చేసిన సేవలు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రశంసించారు. దేశ్పాండే ఫౌండేషన్, కాకతీయ సాండ్‌బాక్స్ టెక్నాలజీస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ నేత రాజా రెడ్డి సౌజన్యంతో సుధీర్ కోదాటి దాదాపు 500 చెస్ బోర్డులను ప్రభుత్వ పాఠశాలలకు బహూకరించారు. సభలో హర్షాత్మక ఆత్మాభివ్యక్తి చెందింది. సుధీర్ కోదాటి మాట్లాడుతూ, "నేటి విద్యార్థులు మొబైల్ వ్యసనానికి లోనవుతున్న ఈ కాలంలో, చదరంగం ద్వారా ఆలోచనా శక్తి, ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యం పెరుగుతాయి. చెస్ కేవలం ఆట కాదు -- జీవితాన్ని నేర్పు గురువు" అని పేర్కొన్నారు. మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతు "ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు మేధో వికాసం అవసరం.చెస్‌తో విద్యా ప్రమాణాలు మెరుగవుతాయి. సుధీర్ కోదాటి రాజకీయేతర సేవలు ఆదర్శాత్మకం' 'అని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతు"విదేశాల్లో ఉండి మాతృభూమి పట్ల మమకారం చూపడం ఆదర్శం.చెస్‌ను ఉద్యమంగా తీసుకెళ్లడం అభినందనీయం" అన్నారు. పి,సి,సి .జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతు "ప్రభుత్వాల స్థాయి సేవలు చేస్తున్నారు. యువతకు స్ఫూర్తి" అంటూ కొనియాడారు. సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నారాయణ గుప్తా గారు చెస్‌తో శాస్త్రీయ దృష్టి, సమస్య పరిష్కారం పెరుగుతుందని



చెప్పారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి" చెస్ మేధస్సుకు వ్యాయామం, మానసిక ఆరోగ్యానికి దోహదం" అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సునీత, మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, ఏ,ఎం,సి చైర్మన్ పాత రాజు, టెంపుల్ చైర్మన్ లింబాద్రి, దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, ఎస్సై ఆంజనేయులు, చెస్ క్లబ్ సభ్యులు కిరణ్ రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు భవాని, సైన్స్ఉపాధ్యాయులు తమ్మల రాజు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉత్తమ్ పద్మావతీ రెడ్డి లకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

**-పుణ్య దంపతులను విమర్శిస్తే మల్లయ్య సొంత తల్లిదండ్రులను విమర్శించినట్టే**

**-వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.**

**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కామ్ కు ఆజ్యం పోసిందే మాజీ ఎమ్మెల్యే బొల్లం**

**-మున్సిపల్ ఎన్నికలను అడ్డం పెట్టుకొని దళితులపై ఎనలేని ప్రేమాబిమానాలు**

**-కేటీఆర్, మల్లయ్య ల దిష్టి బొమ్మ దగ్ధం.**

కోదాడ : జనవరి 27 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల పైన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉప సంహారించుకోని ఉత్తమ్ దంపతులకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్ పద్మావతి లను విమర్శిస్తే మల్లయ్య సొంత తల్లిదండ్రులను విమర్శించి నట్టేనని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం కోదాడ వ్యవసాయ కార్యాలయం ఎదురుగా పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ ఆధ్వర్యంలో కేటీఆర్ బొల్లం మల్లయ్య ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితుల మీద దాడులు చేసి దళితులను నట్టేట ముంచిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ దేనని నేరెళ్ల దళితుల మీద థర్డ్ డిగ్రీ ప్రయోగించి కేటీఆర్ దళితులపైన అక్రమ కేసులు బనాయించి అనేక సందర్భంలో దళిత నాయకులను తండ్రి కొడుకులు అవమానించారన్నారు. మందకృష్ణ మాదిగను కూడా జైల్లో పెట్టిన చరిత్ర కేసీఆర్ దేని అన్నారు ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి కోదాడలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఎక్కడపడితే అక్కడ మట్టి దందా,లిక్కర్ దందాలు చేసుకుంటూ కోదాడ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేశారన్నారు. ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించిన ఘనత బొల్లం మల్లయ్య యాదవ్ కే దక్కిందన్నారు. నియోజకవర్గం లోకాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించిన చరిత్ర హీనుడు బొల్లం మల్లయ్య అని అన్నారు.కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్,షాది ముబారక్ చెక్కుల అవినీతికి మూలం మల్లయ్య అని అన్నారు.మల్లయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాలలో కోదాడ పట్టణాలలో బిఆర్ఎస్ నాయకులు పీఏ గత షాడో ఎమ్మెల్యేతో అనేక దందాలు చేయించిన చరిత్ర బొల్లం మల్లయ్యదేనన్నారు.రెండు నియోజకవర్గాలను కాపాడుకుంటూ ఎక్కడ రూపాయి అవినీతి లేకుండా నీతిగా నిజాయితీగా పాలన కొనసాగిస్తు అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి పైన



వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు 30 సంవత్సరాలుగా ఎక్కడ పావలా అవినీతి లేకుండా పాలన కొనసాగిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి గార్లదేనన్నారు కోదాడ హుజుర్నగర్ లో కుల రాజకీయాలు కక్ష పూర్తి రాజకీయాలు లేవని కేవలం అభివృద్ధి ఎజెండాగా మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ముందుకు పోతున్నారన్నారు. కులాలంటూ కోదాడ ప్రాంత ప్రజల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ ఆర్థిక లాభాలు పొందాలని చూస్తే కోదాడ ప్రజలు సహించరన్నారు. ఈ కార్యక్రమంలో మెంబెర్ లు తమ్మనబోయిన వీరబాబు, చింతలకుంట్ల సూర్యం, మల్లు వెంకట్ రెడ్డి, మనెమ్మ, రెడ్ల కుంట శ్రీను, పోలంపల్లి వెంకటేశ్వర్లు, అభిరామ్, అమర్ సింగ్ పాల్గొన్నారు.

# సెంటిమెంట్ దేవుని బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు


కోనాయపల్లిలో పూజలు చేస్తున్న తెదేపా అధినేత చంద్రబాబు (పాతచిత్రం) (నంగునూరు)


కోనాయుపల్లి వెంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న కేసీఆర్








నంగునూరు:కోనాయపల్లి వెంకటేశ్వరాలయంలో కేసీఆర్ దంపతుల పూజలు(పాతచిత్రం)

**-తెలంగాణ మలిదశ ఉద్యమంలో జాతీయస్థాయిలో ప్రసిద్ధి**

**- ఈనెల 30 నుంచి కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు**

**నంగునూరు, జనవరి 27(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలో సెంటిమెంట్ దేవునిగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సుమారు ఎనిమిది దశాబ్దాల కిందట సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలో వెంకటేశ్వర స్వామిని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి భక్తుల పాలిట కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామి ఆలయం వెలుగొందుతోంది. ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సెంటిమెంట్ దేవునిగా తెలంగాణ ఉద్యమ సమయంలో జాతీయ స్థాయిలో విశేష ప్రాచుర్యం పొందారు. ఉద్యమ సమయంలో తీసుకున్న నిర్ణయాలన్నీ ఈ దేవాలయంలో మొదట పూజ చేసిన తర్వాత కావడం విశేషం. తెలంగాణ మలిదశ ఉద్యమం 2001లో టీఆర్ఎస్ ఏర్పాటుతో ప్రారంభమై ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ 2001 ఏప్రిల్ 27 వ తేదీన కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే హైదరాబాద్ వెళ్ళి తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్)ని స్థాపించారు.

## పసరు వెంకటేశ్వరుడిగా ప్రసిద్ధి చెంది...

ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మితమైన ఆలయంలో విశేష ప్రాచుర్యం పొందిన వెంకటేశ్వర స్వామి మొదట్లో పసరు మందు వెంకటేశ్వరుడిగా పేరు పొందారు. కోనాయిపల్లి గ్రామానికి చెందిన గూడెపు ఎల్లారెడ్డి అనే వ్యక్తికి వెంకటేశ్వరుడు కలలో కనిపించి వివిధ రోగాల నివారణకు చెట్ల పసరు మందు గురించి చెప్పి అంతర్ధానం అయ్యాడట. వెంటనే మెలకువ వచ్చిన ఎల్లారెడ్డి తనకు కలలో చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం అడవికి వెళ్ళి చెట్ల ఆకులు, బెరడు సేకరించి ప్రజలకు అందివ్వడం ప్రారంభించారు. ఈ మందును స్వీకరించిన వారి రోగాలు నయమవడంతో మందుకు గిరాకీ పెరిగింది. మొదట్లో పసరు మందును ఉచితంగా అందించారు. దూర ప్రాంతాల నుంచి రోగులు రావడంతో రద్దీ పెరిగింది. దీంతో కోనాయిపల్లి పసరు మందు కోనాయిపల్లిగా ప్రసిద్ధి చెందింది. రద్దీని క్రమబద్ధీకరించేందుకు గ్రామస్తులు సమావేశమై పసరు మందుకు రుసుము వసూలు చేశారు. అలా వసూలైన సొమ్ముతో కోనాయిపల్లిలో ఎనిమిది దశాబ్దాల కిందట వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి మాఘమాసం శుద్ధ ద్వాదశి నుంచి మూడు రోజులు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.

## కేసీఆర్ సెంటిమెంట్ ఆలయం.. జాతీయ స్థాయిలో ప్రసిద్ధి

ఎనిమిది దశాబ్దాలుగా భక్తులు కోరికలు తీర్చే కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సెంటిమెంట్ దేవునిగా విశేష ప్రాచుర్యం పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ఆలయం జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి చెందింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1985 సంవత్సరంలో రాష్ట్ర శాసన సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కేసీఆర్ కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో నామ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద పెట్టి, పూజలు చేసి వెళ్ళి సిద్ధిపేట స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ వేసి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి కేసీఆర్ ఏ పని అయినా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే ప్రారంభించడం అనవాయితీగా మారింది. ప్రతి ఎన్నికల్లో ఈ ఆలయంలో పూజలు చేసిన తరువాతనే నామినేషన్ వేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కరవు మంత్రిగా, రవాణా శాఖ మంత్రిగా, శాసన సభ ఉపసభాపతిగా పని చేశారు. ఈ పదవుల్లో బాధ్యతలను తీసుకునే ముందు ఈ ఆలయంలోనే పూజలు చేశారు. 2001 ఏప్రిల్ 27 వ తేదీన ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తరువాతనే శాసన సభ ఉపసభాపతి పదవికి, శాసన సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమించేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి(టీ ఆర్ ఎస్)ని స్థాపించారు. హైదరాబాద్ లోని జల దృశ్యం కేంద్రంగా కే సీ ఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ఆధ్వర్యంలో 13 ఏళ్ల పాటు ఉద్యమం కొనసాగి 2014లో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. ఉద్యమ సమయంలో తీసుకున్న కీలక నిర్ణయాలన్నీ ఈ ఆలయంలో పూజలు చేసిన తరువాతనే తీసుకోవడంతో సెంటిమెంట్ దేవాలయంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శాసన సభకు జరిగిన ప్రతి ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఈ దేవాలయంలో పూజలు చేసిన తరువాతనే నామినేషన్ వేశారు. 2001 లో సిద్ధిపేట స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రచారానికి వచ్చిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కూడా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం అన్వాయితీగా వస్తోంది.



## ప్రత్యేక రాష్ట్రంలో నూతనంగా నిర్మితమై..

తెలంగాణ ఉద్యమానికి సెంటిమెంట్ దేవాలయంగా ప్రఖ్యాతి పొందిన కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో రెండు సార్లు 2018, 2023 సంవత్సరాల్లో సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కేసీఆర్ ఆకాంక్షల మేరకు ఆగమ శాస్త్ర నియమాలకు అనుగుణంగా పాత ఆలయం స్థానంలో విశాలమైన దేవాలయాన్ని నూతనంగా నిర్మించారు. రాజగోపురం, విశాలమైన ఆలయ మండపం, స్వామి వారి గర్భగుడి, పద్మావతి అమ్మవారు, గోదాదేవి ఆలయాలను నిర్మించారు. స్వామివారి గర్భగుడికి ఎదురుగా గరుత్మంతుడి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో ప్రత్యేకంగా ఆంజనేయుడిని ప్రతిష్ఠించారు. మండపానికి రాజగోపురానికి మధ్య ఎత్తయిన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా హోమగుండం నిర్మించారు. ఆలయం వెనుక వైపు గ్రామంలో ఆలయానికి సంబంధించిన రెండెకరాల స్థలంలో స్వామివారి కళ్యాణమండపాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.నాలుగు కోట్లను వెచ్చించారు.

## ఈ నెల 30 నుంచి మూడు రోజులు బ్రహ్మోత్సవాలు

పునర్నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చతుర్థ బ్రహ్మోత్సవాలు ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈనెల 30వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యహవాచనం, అంకురార్పణ, రక్షాబంధనం, ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, నిత్య హోమం నిర్వహిస్తారు అనంతరం మధ్యహ్నాం 12 గంటలకి శ్రీభూనీళా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం ఆరు గంటల నుండి ద్వారతోరణ ధ్వజకుంభారాధన నిత్య హోమం తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు చేపడతారు. ఈనెల 31వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి అభిషేకం ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, సుదర్శన హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం ఏడు గంటల నుండి నిత్యహోమం, మంగళ శాసనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతారు. ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉదయం ఆరు గంటల నుండి స్వామివారికి అభిషేకం, నిత్య హోమం, మహాపూర్ణాహుతి, బలిహరణం, చక్రస్నానం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి ద్వాదశారాధన, సప్తవర్ణాలు ఏకాంత సేవ ఆశీర్వచనం ఉత్సవ సమాప్తి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడు రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నాం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 27, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె క్షేత్రస్థాయిలో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని మున్సిపల్ కమిషనర్?ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సహాయార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్?ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్ఓసీ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్

# ఉత్తమ అవార్డు గ్రహీత తహసీల్దార్ నాగభవాని కి ఘనంగా సన్మానం

**-దళిత జాంబవ సొసైటీ హెల్పర్ వ్యవస్థాపకుడు, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో**



**పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:- జనవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల స్థానిక తహసీల్దార్ నిమ్మ తోట నాగభవాని, ఓటరు నమోదు సవరణలో ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో, తహసీల్దార్ నాగ భవాని కి ఉత్తమ అసిస్టెంట్ ఎలక్షన్ రీజినల్ అధికారి (ఏ ఈజఆర్ ఓ గా) జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా, తహసిల్దార్ కు దళిత జాంబవ సొసైటీ హెల్పర్ వ్యవస్థాపకుడు, గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. తధానంతరం శాలువతో ఘనంగా సత్కరించి, ప్రజా సేవలో మరింత నిబద్ధతతో కొనసాగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కందికట్ల బిక్షపతి, జన్ను సారయ్య, బోడ వెంకన్న, హెచ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రాక రైతన్న గోస

**-ఎరువులు విత్తనాల కోసం అప్పుల తిప్పలు..**






**గంభీరావుపేట తెలంగాణ పత్రిక 27**

రైతు లేనిదే రాజ్యం లేదు అంటారు పెద్దలు కానీ నేడు రైతు అంటే అందరికీ అలుసేనన్నట్టుగా మారింది నేటి పరిస్థితి. మట్టిలో పుట్టి, మట్టినే నమ్ముకుని, మట్టితోనే జీవనం సాగించే రైతు జీవితంలో కష్టాలు మాత్రం తీరని వేదనగా మారాయి. ఎండకు ఎండి, వానకు తడిసి, చలిలో వణుకుతూ ప్రకృతితో పోరాడే రైతన్నకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఏమిటి అనే ప్రశ్నలు నేడు తలెత్తుతున్నాయి దేశంలోనే తొలిసారిగా రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి ఆర్థిక సాయం అందించిన రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు ఉంది. కానీ అదే తెలంగాణలో నేడు అనేక మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి జనవరి 26 నుంచి రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా వాస్తవంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్న అసంతృప్తి గ్రామాల్లో కనిపిస్తోంది చాలా మంది రైతులు పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది రైతు భరోసా డబ్బులు ఎప్పుడు వస్తాయోనని అన్నదాతలు ఆసక్తిగా చూస్తు ఈ నగదు త్వరగా అందితే పెట్టుబడుల కోసం చేసిన అప్పుల్లో కొంతైనా తీర్చుకోవచ్చని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 27, తెలంగాణ పత్రిక



వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి లోటు పాట్లు ఉండకూడదు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 జనవరి



మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి లోటు పాట్లు ఉండకూడదు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పి సీఈవో ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీలు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక సెన్సేషన్ - మోతె రాజిరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 27, తెలంగాణ పత్రిక



యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ఒక సెన్సేషన్స్ అని టిడిపి వేములవాడ కమిటీ సభ్యులు ు టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి అన్నారు అన్నారు. రాష్ట్ర ఐటి,విద్య శాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చేసి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, తెలుగుజాతిని కాపాడడానికి చేసిన పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బడుగులు ,బలహీనులు, పేదలు, మహిళలు, యువకులు, రైతులు వారి కష్టాలను, కన్నీళ్లను తెలుసుకుంటూ 226 రోజులు 3132 కిలోమీటర్లు 97 నియోజకవర్గాలు 2094 గ్రామాలు 1.5 కోట్ల మంది గుండె తలుపులను తడుతూ ఆనాడు మంత్రి నారా లోకేష్ యువగళం సాగిందని గుర్తు చేశారు.కూటమి అధికారంలోకి రావడానికి యువగళం గేమ్ చెంజర్ గా పని చేసిందన్నారు...

# సమాజ సేవే మా ధ్యేయం -- విస్డం రైసింగ్ ఫౌండేషన్

**-సదాశివపేటలో యువకుల సేవా సంకల్పానికి ప్రజల మన్ననలు**

సదాశివపేట, జనవరి 27, (తెలంగాణ పత్రిక)





సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువతే నిజమైన మార్పుకు నాంది పలుకుతుందని మరోసారి నిరూపిస్తోంది సదాశివపేట పట్టణంలోని విస్డం రైసింగ్ ఫౌండేషన్. పట్టణంలోని 3వ వార్డుకు చెందిన కొందరు యువకులు ప్రైవేట్ ఉద్యోగాలు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ, మొత్తం 20 మంది సభ్యులతో ఈ ఫౌండేషన్?ను స్థాపించి, నిస్వార్థంగా ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ, హాస్పిటల్ సిబ్బందిని నేరుగా ప్రజల వద్దకే తీసుకొచ్చి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేస్తున్నారు. దీంతో అనేక మంది పేదలు వైద్య సేవలను సులభంగా పొందగలుగుతున్నారు. అంతేకాకుండా వివిధ రీహాబిలిటేషన్ సెంటర్లలో చికిత్స పొందుతున్న, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి తమ సొంత నిధులతో ఆర్థిక సహాయం అందిస్తూ మానవతా సేవకు అద్దం పడుతున్నారు. కాలనీల్లో నెలకొన్న త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు వంటి ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. విద్య కూడా సమాజ అభివృద్ధికి మూలమని భావించిన ఈ యువకులు, ఆర్థిక ఇబ్బందులతో పిల్లలను బడికి పంపలేని కుటుంబాలను గుర్తించి, ఆ పిల్లలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. దీంతో విద్యకు దూరమవుతున్న అనేక మంది చిన్నారులకు భవిష్యత్తుపై ఆశ కలిగింది. విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు ప్రతి నెలా తమ సొంత ఆదాయంలో నుంచి కొంత మొత్తాన్ని సమాజ సేవ కోసం జమ చేసుకుంటూ, ఎలాంటి బాహ్య విరాళాలు తీసుకోకుండా సేవా కార్యక్రమాలను కొనసాగించడం విశేషం. వీరి సేవా కార్యక్రమాలను చూసి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, మరిన్ని యువకులు ఈ ఫౌండేషన్?లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, "విస్డం రైసింగ్ ఫౌండేషన్ పూర్తిగా ప్రజా సేవకే అంకితం. ఇందులోని ప్రతి సభ్యుడు నిస్వార్థంగా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారు. ఎవరినీ విరాళాల కోసం అడగకుండా, మా సొంత నిధులతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. స్వార్థ ప్రయోజనాలకు దూరంగా, నిజమైన సేవాభావంతో ముందుకు సాగుతున్న ఈ యువకులు మరెందరో యువతకు ఆదర్శంగా నిలవాలని సదాశివపేట పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# మానవ--వన్యప్రాణి ఘర్షణ నివారణకు జిల్లా స్థాయి సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 27:( తెలంగాణ పత్రిక)






భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మానవ--వన్యప్రాణి ఘర్షణలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజల భద్రత, పంటల నష్టం, ఆస్తి హానీ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశానికి జిల్లా అటవీ అధికారి హాజరై మాట్లాడుతూ గ్రామాలకు సమీపంలోని అటవీ ప్రాంతాల్లో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వన్యప్రాణులు గ్రామాల వైపు రాకుండా అటవీ సరిహద్దుల్లో పర్యవేక్షణ పెంచాలని, అవసరమైన చోట తక్షణ స్పందన బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అటవీ ప్రాంతాల పరిసర గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మానవ--వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అడిషనల్ కలెక్టర్ పాండు

**-మున్సిపల్ కమిషనర్లు,ఆర్వోలు ఏఆర్వోలు ,టిఓటి ,లకు శిక్షణ తరగతులు**

సంగారెడ్డిజనవరి 27(తెలంగాణ పత్రిక)






మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించి విజయవంతమైన ఎన్నికలకు తోడ్పడాలని అడిషనల్ కలెక్టర్ పాండు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, టి ఓ టి లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు పాల్గొని మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఎన్నికల అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహారణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఎన్నికల నిర్వహణ లో అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, అధికార పరిధి, ఎన్నికల నిబంధనల అమలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. అనంతరం శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం నిబంధనలు, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ రోజు చేపట్టాల్సిన చర్యలు, ఓట్ల లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్రంగా వివరించి మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, టి ఓ టి లకు అవగాహన కల్పించారు. శిక్షణ సమయంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 11 మంది మున్సిపల్ కమిషనర్లు, 103 మంది రిటర్నింగ్ అధికారులు, 103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు,22 మంది ట్రైనింగ్ ఆఫ్ ట్యూటర్స్ శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామాచారి, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, టిఓటీలు పాల్గొన్నారు.

# పోలీస్ ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

తెలంగాణపత్రిక శ్రీరంగాపూర్ మండల్ 27 జనవరి





గణతంత్ర వేడుకల సందర్భంగా శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ సేవలను గుర్తించిన ఎస్పీ, శ్రీరంగాపూర్ మండల్ ఎస్సై హిమబిందు మేడం మరియు కానిస్టేబుల్ మధు వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇంకా ప్రజలకు మరింత సేవ చేసి, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల పక్షాన నిలబడాలని వారికి ఎమ్మెల్యే మెగా రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఎస్పీ సునీత రెడ్డి ప్రశంసా పత్రం ని అందిస్తూ తెలిపినట్టు ఎస్సై హిమబిందు మేడం తెలియజేశారు.

# వన్య ప్రాణులను కాపాడుకుంటూ.. ఎకో టూరిజాన్ని ప్రోత్సహించుకుందాం

తెలంగాణ పత్రిక జనవరి 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో






జీవ వైవిధ్య పరిరక్షణలో అటవీ జంతువుల పాత్ర ఎనలేనిది అటవీశాఖ భద్రాద్రి సర్కిల్ స్థాయి వర్క్ షాప్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి డీఎఫ్ఓతో కలిసి తెలంగాణ వన జీవన ధార బ్రోచర్ ఆవిష్కరించిన రామసహాయం ఖమ్మం:అడవుల్లోని వన్య ప్రాణులను కాపాడుకుంటూ.. ఎకో టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అటవీ శాఖ ప్రత్యేక సమావేశంలో సూచించారు. భద్రాద్రి సర్కిల్ స్థాయి.. వర్క్ షాప్ ను ఖమ్మం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించగా.. ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ చర్యలతో అటవీ సంపదకు, అక్కడి వన్య ప్రాణులకు హాని జరగకుండా కాపాడడంలో అటవీ శాఖ పాత్ర కీలకమైందని గుర్తు చేశారు. వన్య ప్రాణి సంరక్షణ చట్టం ఆధారంగా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు.కనకగిరి, పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కనకగిరి, పులి గుండాల ఎకో టూరిజం ప్రాజెక్టుపై డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా.. పురోగతి బాగుందంటూ ఎంపీ అభినందించారు. ఆ ప్రాంతాల్లోని సుందరమైన పక్షులు, వన్యప్రాణులన్నింటినీ కాపాడుకుంటూ ఎకో టూరిజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ వన జీవనధార బ్రోచర్, పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీఎన్నికలను సజావుగా నిర్వహించాలి!

–జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్‌భూపాలపల్లిజిల్లాప్రతినిధిజనవరి 27 తెలంగాణ పత్రిక:





రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో ఆబ్జర్వర్లు తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ ఆదేశించారు.

## సంగారెడ్డిలో ఒక్కరోజు బ్యాంకు ఉద్యోగుల సమ్మె జయప్రదం

సంగారెడ్డి జనవరి 27 (తెలంగాణ పత్రిక)



సంగారెడ్డిలో బ్యాంకు ఉద్యోగులు మంగళవారం ఐదు రోజుల పని దినాలు మాత్రమే కల్పించాలని కోరుతూ సమ్మె నిర్వహించారు. సంగారెడ్డి కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ, 15 గా ఈ డిమాండ్ కోసం పోరాడుతున్న పట్టించుకోవడంలేదని బ్యాంకు ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలని ఆయన కోరారు. ఈ సమ్మెతో బ్యాంకుకు కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. ఒక్కరోజు ఏర్పడినంత మాత్రాన ఉక్కిరిబిక్కిరి అయ్యే బదులు మా యొక్క కోరికలు ఒకటే ఒకటి ఉన్నది కాబట్టి వాటిని సరి చేస్తే మేము అందరం బాగా పనిచేస్తామని ఆయన తెలపడం జరిగినది. ఐదు రోజుల పని దినాన్ని బ్యాంకు వారికి ఇస్తే మరి ఇతర ఉద్యోగులు కూడా అడిగి సూచనలో ఉన్నారని నాలాంటి అప్పుడు ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని తెలపడం జరిగినది. వేరే ఉద్యోగస్తులతో పోల్చి మాకు అన్యాయం చేయడం సరికాదని కోఆర్డినేటర్ కమిటీ అధ్యక్షుడు పవన్ తెలిపారు. టీచర్ల కంటే చాలా సెలవులు వస్తాయి కానీ మాకు ఎలాంటి సెలవులు రావు కాబట్టి ఐదు రోజుల పరిధిలో పెడితేనే బావుంటుందని మా యొక్క కోరికలు నెరవేర్చే వరకు సమ్మెలను కొనసాగిస్తామని ఆయన కోరడం జరిగినది. బ్యాంకు ఉద్యోగుల ఒత్తిడిని అర్థం చేసుకొని ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి ఐదు రోజుల పది దినాలు పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులందరూ పాల్గొన్నారు

# నాలుగు లక్షలతో రథం(తేరు)కు షెడ్డు ఏర్పాటు చేసిన సుధా రెడ్డి

–సుధా రెడ్డిని సన్మానించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 27



కల్వకుర్తి నియోజకవర్గం లోని మార్చాల గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో తేరు (రథం) పెట్టడానికి షెడ్డు నిర్మాణం చేపట్టారు. మార్చాల మాజీ సర్పంచ్ దేశం అల్వాల్ రెడ్డి కూతురు శ్రీమతి సుధా రెడ్డి 4 లక్ష రూపాయలతో తీరు రథం పెట్టడానికి ఒక షెడ్డును ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సుధా రెడ్డికి మహిళలు ఘనంగా సన్మానించారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు సుధా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న ప్రవీణ్ కు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

కోదాడ : జనవరి 27 ( తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,500 మీసేవా కేంద్రాల్లో అత్యుత్తమంగా, అత్యధిక సేవలను అందించిన నిర్వాహకుడిగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన పద్మావతి మీసేవా కేంద్రం నిర్వాహకుడు కోడుమూరి ప్రవీణ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ నివాసం నందు కోడుమూరి ప్రవీణ్ కు బిజెపి నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో ప్రవీణ్ చూపిన నిబద్ధతకు గుర్తింపుగా అవార్డును అందుకోవడం జరిగిందని. ప్రజా సేవనే లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ సేవలను సామాన్యులకు సులభంగా చేరవేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సేవలను అందించిన మీసేవా కేంద్రంగా పద్మావతి మీసేవా కేంద్రం నిలిచిందని పేర్కొన్నారు. ప్రవీణ్?ను ఇతర మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ బాబు, బిజెపి సీనియర్ నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ సుంకర లింగారెడ్డి, బిజెపి నాయకులు ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్దన్, కుదుమూరి విశ్వేశ్వరరావు, కొండ్లె రవి, వంగాల పిచ్చయ్య, సంపేట భాగ్యరాజు, చిలుకూరు శ్రీనివాస్, ఏపూరి సత్యరాజ్, మారుతి కొండయ్య తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## 36వ డివిజన్ నందు పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ను సన్మానించిన డి ఎం హెచ్ వో బృందం

తెలంగాణ పత్రిక జనవరి 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరంలో మంగళవారం 15వ ఆర్థిక సంఘ మరియు మున్సిపల్ సాధారణ నిదులతో రూ? 243.00 లక్షల తో 36వ డివిజన్ నందు పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయ , మార్కెటింగ్ , కో–ఆపరేటివ్ , చేనేత ఒ జౌళి శాఖామాత్యులు) హాజరై ప్రారంభించిన అనంతరం డి ఎం హెచ్ వో బృందం 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ను సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు , డివిజన్ నాయకులకు మరియు ప్రజలకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ముందు ముందు పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ వో డాక్టర్ రామారావు , డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ వేణుగోపాల్ , అడిషనల్ డి ఎం హెచ్ వో చందు నాయక్ , పి ఓ ఎన్ హెచ్ ఎం ఎతీ.బిందు శ్రీ మేడం , పి ఓ ఐతీ అరుణ మేడం , యూపీహెచ్ యం ఓ ఐతీ దేవిశ్రీ , ఐతీ నిహారిక , బీడీకే యం ఓ అమినా నాజ్ , సూపర్వైజర్స్ జైపాల్ , రజిని యూపీహెచ్ స్టాఫ్ అండ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు .

# నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

చిలుకూరు జనవరి27:( తెలంగాణ పత్రిక)



చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన కోదాడ టౌన్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అభిమానులు సామాజిక కార్యక్రమాలను కూడా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా షేక్ మీరాసాహేబ్ బాలకృష్ణ శాలువాతో సన్మానించడం జరిగినది.

# దేవాలయ భక్తులకు స్పెషల్ రూమ్ బాత్రూములకు భూమి పూజ

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 26 జనవరి 2026



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నాగరాల ఫస్ట్ సెంటర్ నందు దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు మరియు శివ స్వాములకు వివిధ రకాల మాలలు వేసే భక్తులకు ఆంజనేయ స్వామి దేవాలయం సన్నిధిలో ఐదు లక్షల వ్యయంతో ఒక రూము మరియు బాత్రూమ్స్ టాయిలెట్స్ నాలుగు నిర్మించడానికి గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్ ఈరోజు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి పనులకు 5 లక్షల వ్యయం ఖర్చు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు జిల్లా కలెక్టర్

సంగారెడ్డి జనవరి 27 (తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్ పి ప్రావిణ్య మంగళవారం తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈ కోడు అమల్లోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నియమా వాళ్ళని తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అలాంటి ఏవి జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేలా చూడాలని ఆమె తెలియజేశారు. ఎన్నికల కోడ్ను మాత్రం తప్పనిసరిగా పాటించాలని సూచించడం జరిగినది.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

భీమారం తెలంగాణ పత్రిక జనవరి 27



రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో, అధికారులతో కలిసి కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణి చేశారు. మంగళవారం భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో కళ్యాణలక్ష్మి 39 చెక్కులు 3,94,524, విలువ గల , ముఖ్యమంత్రి సహాయం నిది చెక్కులు 26 లబ్ధిదారులకు విలువ గల 6,21,000 చెక్కుల చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సభ్యులు సీనియర్ నాయకులు, అన్ని విభాగాల అధ్యక్షులు, యువకులు తదిరులు పాల్గొన్నారు..

# శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవం

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 27 జనవరి 2026



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ప్రింట్ మీడియా సభ్యులందరి సమక్షంలో ఈరోజు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రెస్ క్లబ్ ను నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి టెంపుల్ దగ్గర నిర్వహించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా బాలరాజు, ఉపాధ్యక్షుడు చీర్ల శివసాగర్, ప్రధాన కార్యదర్శిగా కేశపాగ నారాయణ, సంయుక్త కార్యదర్శి కే సురేష్, కోశాధికారి నరేష్ గౌడు, ప్రచార కార్యదర్శి శరత్ కుమార్, కార్యవర్గ సభ్యులు హరీష్ గౌడు, శ్రీనివాసులు, డాక్టర్ మద్దిలేటి, కేశపాగ మదిలేటి, నరేష్, భాష గౌరవాధ్యక్షులుగా రవీందర్ గౌడ్, రంగస్వామి, వెంకటేష్ గౌడ్, వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్రికా రిపోర్టర్లు అందరూ పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల ఎస్సై రమేష్?బాబు చేతుల మీదుగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్?బాబు మాట్లాడుతూ...రజక వృత్తిదారులు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సంఘం ఐక్యతతో ముందుకు సాగుతూ తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్యతో పాటు వరిపల్లి వెంకటేష్, మడి పెద్ది మహేష్, వరిపల్లి మురళి, వరిపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రంపాడు జాతర ఆరోగ్య కేంద్రం డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ





ఆత్మకూరు , జనవరి 26, (తెలంగాణ పత్రిక):

సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అప్పయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ రహదారి పరిధిలో పలు ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు మెడికల్ ఎమర్జెన్సీ సబ్ సెంటర్లు పనిచేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, మందుల నిల్వలు, రికార్డులు, పరిశుభ్రత, సిబ్బంది హాజరును పరిశీలించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీలో స్పెషల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం తనిఖీ

-జిల్లా ఆరోగ్య వైద్యాధికారి రాజశ్రీ.





కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 27.

కోటగిరి మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం రుద్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీలో భాగంగా కోటగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య వైద్య అధికారి రాజశ్రీ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గదిని మందులను భద్రపరిచే గదిని తనిఖీ చేసి చేశారు. ఆసుపత్రి నందు పలు రకాల రిజిస్టర్లను పరిశీలిస్తూ రోజువారీ హాజరు పట్టికను పరిశీలించి సిబ్బంది అటెండెన్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ.... రుద్రూర్ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు సబ్ సెంటర్ ద్వారా తీసుకొని వచ్చి ఆరోగ్య పరీక్షలకు వైద్య చికిత్సలను నిర్వహించుటకు ప్రతి గ్రామం ద్వారా ఏఎన్ఎం లు తీసుకురావడం జరుగుతుందన్నారు.కోటగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం నందు వారానికి మూడు రోజులు ఫిజీషియన్ డాక్టర్ ద్వారా వైద్య పరీక్షలు చేస్తూ అవుట్ పేషెంట్లను ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కేంద్రం నందు డాక్టర్ల కొరత ఆస్పత్రి భవనం అందుబాటు లేకపోవడంతో ప్రభుత్వం దృష్టికి సమాచారాన్ని అందించడం జరిగిందన్నారు. ప్రతిరోజు డాక్టర్ సుప్రియ చేత ఆరోగ్య సేవలను అందిస్తూ కోటగిరి మండలంలోని గ్రామ ప్రజలకు ప్రతినిత్యం రోగులను పరీక్షించి వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ రోగులకు ఆరోగ్య సేవలను అందించడంతోపాటు వైద్య సిబ్బంది సకాలంలో విధులను పాటిస్తూ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలో ఆమె వెంట డాక్టర్ సుప్రియ స్టాఫ్ నర్సులు చిన్నమ్మ శిల్ప శివాబాయి ల్యాబ్ టెక్నీషియన్ షేక్ నిజాముద్దీన్ కోటగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి సబ్ రిజిస్టర్ ఆఫీస్ కోసం జగ్గారెడ్డి వార్నింగ్

సంగారెడ్డి జనవరి 27 (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి జిల్లా సబ్ రిజిస్టర్, రిజిస్ట్రేషన్ ఆఫీసు మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గరెడ్డి హెచ్చరించారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ పేరుతో ఆఫీసులను పటాన్చెరువు పరిధి కర్తనూరుకు తరలించే అధికారులు నిర్ణయాన్ని వ్యతిరేకించారు. మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయొద్దని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. సంగారెడ్డి లో బిజినెస్ ఎక్కువ నడవడం ఎవరికి మింగుడు పడతా లేదో తెలియాలని ఇట్లాంటప్పుడు ఇంటిగ్రేటెడ్ ఆఫీసును పటాన్చెరువు పరిధికి మార్చడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇది ఏమైనా జిల్లా సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ ఆఫీసును మరోచోటికి మారడం ఊరుకునేది లేదని జగ్గారెడ్డి తెలియజేశారు.

## జాతీయ రహదారి-65 పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

-డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 27





సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ జాతీయ రహదారి మాసోత్సవం లో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి--65 పై ద్విచక్ర నాలుగు చక్రాల వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్ సీటుబెల్ట్ వినియోగం వేగ నియంత్రణ మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ మరియు ఎక్సైజ్ డిపార్టుమెంటు పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు.

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

-మొదటి పేజీ తరువాయి : ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

-మొదటిపేజీ తరువాయి : యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

## సంగారెడ్డితారా కళాశాలను సందర్శించిన కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్

సంగారెడ్డి జనవరి 27 (తెలంగాణ పత్రిక)

తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ని కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ గారు సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణా తెలిపినారు. ఉన్నత విద్యాశాఖ కళాశాల జాయిన్ డైరెక్టర్ తారా కళాశాల ను సందర్శించి నూతన బిల్డింగ్ అభివృద్ధి స్థాయిని, విద్యార్థుల యొక్క రిజల్ట్సును, కళాశాలలో ప్రవేశపెట్టిన నూతన సర్టిఫికెట్ కోర్సులు, వాటి ద్వారా విద్యార్థులు పొందుతున్న ప్రయోజనాలను చూసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో ప్రతి రూము సందర్శించి అధ్యాపకులు విద్యార్థులకు చేస్తున్న బోధనపై సంతృప్తిని వ్యక్తం చేయడమే కాకుండా కళాశాల విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొనడం, జాతీయ సమైక్యత శిబిరాలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన తంజావూర్ పెయింటింగ్ సంబంధించి సర్టిఫికెట్ కోర్సును ప్రశంసిస్తూ విద్యార్థులు వేసిన వివిధ పెయింటింగ్ లను చూసి వారిని అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ అధ్యాపక బృందము పాల్గొన్నారు.




కళాశాల అభివృద్ధికి సంబంధించి తమ పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మానవహారం

-దళిత బిడ్డ మరణానికి కారకులైన ప్రతి పోలీసు అధికారులపై చర్యలు తీసుకున్న దాకా పోరాటం ఆగదు

చిలుకూరు జనవరి 27: ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారణమైన బాధ్యులందరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చిలుకూరు మండల కేంద్రం లోని బస్టాండ్ సెంటర్లో నేషనల్ హైవే 65 రోడ్డుపై నిరసన మానవహారం కార్యక్రమం నల్ల జెండాలు చేపట్టి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.కర్ల రాజేష్ హత్యకు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, ఈ ఘటనలో ప్రత్యక్షంగా మరియి పరోక్షంగా బాధ్యులైన పోలీస్ మరియు ఇతర అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానిలో భాగంగానే మండల కేంద్రంలో మానవహారం తో పాలకుల కు, అధికారులకు నిరసన తెలియజేయడం జరుగుతుందని ఫిబ్రవరి 5న సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారు అని తెలియజేశారు, చిలుకూరు పోలీసుల చేతిలో లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ సిఐ ప్రతాపలింగంను సస్పెండ్ చేసి పోలీసు ఉన్నతాధికారులు చేతులు దులుపుకున్నారని తెలిపారు. మరియు ఈ కేసులో ప్రత్యేక సంబంధం ఉన్న నాటి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి గారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోకుండా చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడం పోలీసు ఉన్నతాధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితుడైన సురేష్ రెడ్డి ఎస్ఐని కాపాడుతున్నారని తెలిపారు. వెంటనే ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా కర్ల రాజేష్ హత్యకు ప్రధాన కారణం నాటి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించి వెంటనే హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ తో కోదాడ నియోజకవర్గం తో పాటు సూర్యాపేట జిల్లా మొత్తం అఖిల పక్ష పార్టీలు, ప్రజా, విద్యార్థి ,కుల సంఘాలు నిరసన కార్యక్రమాలలో కలసివస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఈ అంశం పై నిమ్మకు నిరెత్తి నట్లుగా వ్యవహరించడం విడ్డూరామని వారు ఈ ఘటన పై తక్షణమే స్పందించాలని డిమాండ్



చేయడం జరిగింది. అదేవిధంగా ఫిబ్రవరి 5వ తేదీన అఖిలపక్ష పార్టీలు ప్రజా విద్యార్థి కుల సంఘాల మద్దతుతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు మహా ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు,అఖిల పక్ష నేతలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని,ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీను మాదిగ, భువనగిరి యాదాద్రి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ వివిధ గ్రామాల నుండి ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ మోలుగురి నాగరాజు,ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దేల శ్రీనివాస్ మాదిగ,మేరీగా రామారావు మాదిగ,జెర్రిపోతుల గూడెం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సైదులు మాదిగ,నెమ్మది మహేష్ మాదిగ, వంగూరి రమేష్ మాదిగ, లచ్చయ్య మాదిగ, భగత్ మాదిగ,మంద రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు,

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం దిశా నిర్దేశం

-మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం.... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిజనవరి 27(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సజావుగా సాగాలంటే ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు అన్నింటినీ తూచా తప్పకుండా పాటించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.




ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలు సిద్ధం చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. నామినేషన్ సెంటర్లలోని అన్ని గదులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నోటిఫికేషన్ వెలువడినందున వెంటనే ఎంసీసీని అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా సీజ్‌ర్లు, రోజువారి నివేదికలు తదితర అంశాల్లో పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, జోనల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలు పటిష్టంగా వైద్య ఆరోగ్య సేవలు అందించాలి

-డిఎంహెచ్వో డాక్టర్.లలితాదేవి

రంగారెడ్డి జనవరి 27 (తెలంగాణ పత్రిక):-



పల్లె దవాఖానాలు పటిష్టంగా వైద్య ఆరోగ్య సేవలు అందించాలి అని రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్.లలితా దేవి అన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో వైద్య సేవలు అందిస్తున్న 158 పల్లె దవాఖాన వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్.లలితా దేవి మాట్లాడుతూ పల్లెల్లో మాతా శిశు సంక్షేమం కార్యక్రమాలు అసంక్రమిత వ్యాధులు క్యాన్సర్ కేర్,వయోవృద్ధుల సేవలు,పన్నెండు వైద్య సేవల కార్యక్రమాలు పల్లె దవాఖాన పరిధిలోని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని దిశా నిర్దేశం చేశారు.అనంతరం సిపి సిహెచ్ ట్రైనింగ్ లో ప్రతిభ సాధించిన వైద్యులకు ప్రశంస పత్రాలు,నిరంతర ఆన్లైన్ వైద్య సేవలు,గ్రామాలలో అందించుటకు ఇంటర్నెట్ డ్రాంగుల్స్,సిమ్ కార్డ్స్ అందించారు.ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్.పాపారావు,పల్లె దవాఖాన ప్రోగ్రామ్ అధికారి డాక్టర్.వినోద్,రాజేష్,డిప్యూటీ డిఎంహెచ్వోలు,ప్రోగ్రాం అధికారులు,డెమో శ్రీనివాసులు,డిపిఓ అక్రమ్,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం జనవరి 27 (తెలంగాణ పత్రిక)




విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇష్టంతో చదవాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ అధ్యక్షతన సర్పంచ్ ఉప సర్పంచ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి మొక్కలను బహుకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, విద్యార్థుల నమోదుకు కృషి చేస్తానని తెలిపారు.పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేయబడిన హౌస్ కెప్టెన్స్ కు, పాఠశాల లీడర్స్ కు బ్లేజర్,షాచేలు,షూలను సర్పంచ్,ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి,చైతన్య,అరుణ జ్యోతి,హరిత,తిరుమల, సునీత,సరిత,కల్పన, యశోదర విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

కామారెడ్డి ,జనవరి 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు -- 2026




రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ఏ సి ఎల్ బి మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:

నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ28.01.2026 (బుధవారం)
(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)
(సాయంత్రం 5.00 గంటల వరకు)
నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026(శనివారం)
(ఉదయం 11.00 గంటల నుండి)
చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ 31.01.2026 (శనివారం)
(పరిశీలన పూర్తయిన వెంటనే)
అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)
(సాయంత్రం 5.00 గంటల వరకు)
అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 (సోమవారం)
(సాయంత్రం 5.00 గంటలకు ముందు)
నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)
తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)
పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం)
(ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)
రీ-పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం)
ఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం)
(ఉదయం 8.00 గంటల నుండి )
ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 28న ముంజంపల్లికి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ రాక

కరీంనగర్ టౌన్,జనవరి27(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కరీంనగర్ జిల్లాకు రానున్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, నిధుల కోత విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగానే మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి కార్మికులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమం పాల్గొంటారని టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

-పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాని యాదవ్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి పట్టణం) జనవరి 27



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాని యాదవ్ ను పార్టీ అధిష్టానం పేరును ఖరారు చేసింది. పదో వార్డులో నాని యాదవ్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. నాని యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉద్యమాలు చేస్తూ కల్వకుర్తి ఎన్ ఎస్ యు ఐ,యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశానని ఈసారి పదో వార్డు ప్రజలు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. 10వ వార్డు ప్రజలు నన్ను గెలిపిస్తే కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.

## పెండింగ్ వేతనాలకై డిపిఓ కి వినతి

-వినతి పత్రం అందించిన జిల్లా పంచాయతీ ఆపరేటర్లు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 27



పెండింగ్ వేతనాల కోసం జిల్లాలోని 63 మంది ఆపరేటర్లు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) ని కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా వేతన బకాయిలు పెండింగ్ లో ఉండడం మూలాన తీవ్ర ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నామని, విధులు నిర్వర్తించలేక సతమతం ఆవుతున్నామని, బకాయి పడ్డ వేతనాలను త్వరగా ఇప్పించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని పంచాయతీ ఆపరేటర్లు డిపిఓని కలిసి వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన డిపిఓ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ కి మూడు వార్డులు కేటాయించాలి. బత్తినేని హనుమంతరావు.

కోదాడ: జనవరి 27(తెలంగాణ పత్రిక)



కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీకి మూడు వార్డులు కేటాయించాలని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల కార్యదర్శి, మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డిని, కోదాడ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 1,2,3,4 7 ,17,1819,23 వార్డులలో కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉంటుందని ఈ వార్డులలో కనీసం వీటిలో మూడు వార్డులైన కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ పొత్తులో భాగంగా కేటాయించాలని స్థానిక శాసనసభ్యులు నలమాద పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు.

## నూతన పాలకవర్గం రాకతో దారికి మోక్షం

నడిగూడెం జనవరి 27 (తెలంగాణ పత్రిక)



గ్రామంలో ఐదవ వార్డులో ఎన్నో ఏళ్లుగా రాకపోకలు లేకుండా కంపచెట్ల తో నిండి ఉన్న రహదారిని నూతన సర్పంచ్ గా దున్న శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పాలకవర్గ సభ్యులతో చర్చించి కంప చెట్లను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలలో పెరిగిన కంపచెట్లను యజమానులు తొలగించాలని, ఖాళీ స్థలాలలో ఉపయోగపడే పండ్ల మొక్కలు, పూల మొక్కలను నాటాలని కోరారు.రహదారి శుభ్రంచేయటంతో ప్రజలు రాకపోకలకు పడ్డ ఇబ్బందులు తొలగడంతో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ అభివృద్ధి కొరకు విస్తృత చర్యలు

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 27 జనవరి 2026



కంబల్లాపూర్ గ్రామ సర్పంచ్ పి విజయకుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యుల మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైన్మెన్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలో డ్రైనేజీ సమస్యను, వాటర్ సమస్యను రోడ్లపై కంపచెట్లను, రోడ్లపై నీళ్లను వదలడం, ఇంకుడు గుంతలు లేనటువంటి వాటిని గుర్తించి వారికి ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా అలాగే ,గ్రామంలో విద్యుత్ సమస్య ఉన్న విద్యుత్ పోల్స్ డ్యామేజి ,ఉన్న పోల్స్ గుర్తించి గ్రామంలో ఉన్న సమస్యల గుర్తింపు కోసం గ్రామంలో విధివీధి తిరుగుతూ, సమస్యలను ఐడెంటిఫై చేస్తూ, వాటిపై పరిష్కారానికి పూర్తి సహాయ చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్ ఎలక్ట్రిసిటీ లైన్మెన్ శ్రీనివాసులు ,వార్డు మెంబర్ రాముడు ,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



**భీమారం తెలంగాణ పత్రిక జనవరి 27:**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60,000 రూపాయల విలువైన మైక్ సెట్ మరియు బాక్సులను మన్నెగూడెం వాసియైన తేలు నరేష్(మాజీ సర్పంచ్ మన్నెగూడెం) స్పాన్సర్ చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం తేలు నరేష్? కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక భీమారం గ్రామ ప్రజలు, సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు కూడా ఆయనను అభినందించారు. ఈ బహూకరణ పాఠశాల కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు జరపడానికి ఎంతో ఉపయోగపడుతుందని అందరూ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ విద్యా సంస్థల అభివృద్ధికి ఇలాంటి స్థానిక సహకారాలు ఆదర్శప్రాయమైనవని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## మాజీ కౌన్సిలర్ గీతమ్మ పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన

**-ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 27/01/26**

మాజీ కౌన్సిలర్ గీతమ్మ పాడే మోసిన ఎమ్మెల్యే ఈరోజు గద్వాల టౌన్ 3వ వార్డ్ చెందిన మాజీ కౌన్సిలర్ గీతమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం అనంతరం అంతిమ యాత్రలో పోల్గోన్న జరిగింది. ఎమ్మెల్యే గారి వెంటనే జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు నరసింహ రెడ్డి, ఆనంద్ గౌడు సాయి శ్యామ్ రెడ్డి, తుమ్మల నర్సింహులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల నేల మట్టి పరీక్ష శిక్షణ కార్యక్రమం



**నర్సంపేట జనవరి 27 తెలంగాణ పత్రిక**

జెడ్పిహెచ్ఎస్ ఇటికల్?పల్లి లో కృషి విజ్ఞాన కేంద్రం మమ్నూర్ వారి సహకారంతో పాఠశాల నేల ఆరోగ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో 50 మంది విద్యార్థులు ఎంపికచేసి మట్టి నమూనాలు ఎలా సెకరించాలి ఈవిధంగా మట్టి పరీక్ష చేయాలి శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి విద్యార్థులకు మట్టి పరీక్ష యొక్క ఉపయోగాలు మరియు సాగు ఖర్చు ఎలా తగ్గించుకోవచ్చో తెలియ జేసారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ ఇటిక్యాలపల్లి హెడ్ మాస్టర్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నర్సంపేట కృష్ణ కుమార్, కిరణ్ సైన్స్ టీచర్, ఏఈవో అబిద్ హుస్సియన్, కెవికె మమ్నూర్ నుండి హర్ష రెడ్డి ఎస్ ఆర్ ఎఫ్ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే గద్దెలపై కొలువు తీరనున్న సారలమ్మ

**-సమ్మక్క- సారలమ్మ జాతరకు ఏర్పాట్లు సర్వం సిద్ధం**

**-సకల ఏర్పాట్లతో భక్తజనానికి ఘన స్వాగతం పలుకుతున్న వీణవంక మినీ మేడారం..**

**వీణవంక ప్రతినిధి, జనవరి 27 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల వ్యాప్తంగా సమ్మక్క -సారలమ్మ జాతర కు వీణవంక, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, చల్లూరు, ఎల్బాక- గంగారం గ్రామాలలో వనదేవతల జాతరకు జాతర నిర్వాహకులు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. బుధవారం రోజున అంగరంగ వైభవంగా సాయంత్ర సమయాన, కొయ పూజారులతో, ఒగ్గుడోల చప్పుల మధ్య శివశక్తుల పూనకాలతో, గుగ్గిల ధూపాలతో, గ్రామస్తుల సహకారంతో వనదేవతలలో ఒకరైన సారలమ్మను వనం నుండి జాతర ప్రాంగణానికి పండుగ వాతావరణం లో పంచభూతాలు దద్దరిల్లిలా, భక్తుల కోలాహలం నడుమ, గ్రామ ప్రజలు అమ్మవారికి పసుపు, కుంకుమతో తిలకం పెట్టి, అమ్మవార్లకు హారతి పడుతూ టెంకాయ కొడుతూ, అమ్మవారికి ఎదురుగా బిందెలతో నీళు ౢనారాగిస్తూ అమ్మవారిని ఆలింగనం చేసుకుని, భక్తుల పాపాలను తోలించుకుంటారు. సారలమ్మ తల్లిని గద్దెకు తీసుకువచ్చే అపురూప ఘట్టం కోసం భక్తజనం ఎంతో ఆశగాఎదురు చూస్తూ, సంతోష సంబరాలతో, నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారిని గద్దెల వద్ద ప్రతిష్ఠించడం భక్తులకు మరపురాని, మధురఘట్టం. వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారంను తలపించే వనదేవతల, జన జాతరకు సకల ఏర్పాట్లతో అనంత కోటి భక్తజనానికి వీణవంక గ్రామం ఘన స్వాగతం పలుకుతుంది.



## శివ నామస్మరణతో మారుమోగిన చెరువుగట్టు దేవాలయం

**-పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు**

**నల్గొండ జిల్లా బ్యూరో//జనవరి//తెలంగాణ పత్రిక):-**

తెలంగాణ శ్రీశైలం క్షేత్రం చెరుగట్టు పరమ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్తులు శివనామస్మరణలతో సోమవారం తెల్లవారుజామున సకల దేవతలు తరలివచ్చిన భక్తజనులు జయ జయ ద్వానాలతో నడుమ సముదురు శోభీతంగా తీర్చిదిద్దిన కళ్యాణమండపం లేలేత సూర్యకిరణాలు అపార పద్మములను తాకుతుండగా ఈశ్వరుడి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. యాగ్నీకుల అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితవధాని ఆచారత్వంతో దేవాలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చకత్వంతో



రుత్వికుల మేదమంత్రాల నడుమ స్వామి అమ్మవారి పరిణయతంతు శైవాగము క్రమంగా నిర్వహించారు. సకల దేవతల సమక్షంలో త్రినేత్రుడు పార్వతి అమ్మవారి కి మాంగల్యా ధారణ చేశారు కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు రామలింగేశ్వర క్షేత్రంగా పేరిందిన చెరువు గట్టు ఆలయ కళ్యాణ మండపంలో బుధవారం తెల్లవారుజామున ఆవిష్కృతమైన విశేషం ఇది ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్ రెడ్డి, ఆలయ



ఈవో సల్వాడి మోహన్ బాబు, సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఈశ్వరయ్య గౌడ్, నాయకులు గడుసు శశిధర్ రెడ్డి, రేగట్టే నవీన్ రెడ్డి, డైరెక్టర్లు కమలపల్లి మల్లేష్, ఇరుకుల్ల సంపత్, ప్రజ్ఞాపురం సత్తి, మర్రి లింగస్వామి, నల్ల అనిత, ఆలయ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో హెల్మెట్ ధరించి వాహనం ర్యాలీ నిర్వహించిన ఎస్సై సునీల్ సర్పంచ్ లు

**కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 27**

కోటగిరి మండలంలోని గన్నారం ఎక్స్ రోడ్డు నుండి లింగాపూర్ గ్రామం వరకు కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో అరవ్ అలీవ్ కార్యక్రమంలో భాగంగా పి.ఎస్ ఆర్. నగర్ సర్పంచ్ లింగాపూర్ సర్పంచ్ గ్రామ యువకులు ఎలిమెంట్లను ధరించి టూ వీలర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ.... వాహనాలను నడిపే సమయంలో ఫోన్ మాట్లాడొద్దని వాహనదారులకు యువతకు సూచించారు. రోడ్డు దాటే సమయంలో రోడ్డు భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడప రాదని అన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతే అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా



ఉంటాయన్నారు కుటుంబ యజమాని ప్రమాదంలో మరణిస్తే కుటుంబంలోని సభ్యులు బాధపడుతూ జీవనం సాగిస్తూ కుటుంబ భారాన్ని మోయలేకుండా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గ్రామాల్లోని యువకులకు సర్పంచ్ ల చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై సునీల్ కు పోలీస్ సిబ్బందికి గ్రామ సర్పంచులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ గ్రామ సర్పంచ్ దొడ్డిమీది శారద రాజప్ప పటేల్ పి ఎస్ ఆర్ నగర్ సర్పంచ్ దేగాం హనుమంతు ఉపసర్పంచ్లు దేగాం భూమయ్య అన్నపూర్ణ మోహన్ మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి

**-తక్షణమే దేశరత్తుగాక్షమాపణ చెప్పాలి**

**-ఉత్తమ్ దంపతులు చేసిన అభివృద్ధిపై ఎక్కడికైనా చర్చకు సిద్ధం.**

**-ఇప్పటికైనా తప్పుడు కూతలు మానుకో మహిళా నాయకులు**

**కోదాడ: జనవరి 27 (తెలంగాణ పత్రిక)**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ కోదాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమవెంకటరత్నంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దేవరపల్లి మల్లేశ్వరినాగిరెడ్డి మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం అహంకారానికి నిదర్శనమన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థాయి ఎక్కడ బొల్లం స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులపై ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదు అని ధ్వజమెత్తారు. గతంలో



టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 600 ఓట్ల మెజార్టీతో గెలిచి విరవిగుతున్నారని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పద్మావతి రెడ్డిచేతిలో 60 వేల ఓట్లతో ఓడిపోయిన సంఘటన గుర్తు చేసుకోవాలని ఇప్పటికీ సిగ్గు రాలేదని తక్షణమే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు ఆయన రాజకీయ పతనానికి ఈ వ్యాఖ్యలే పునాది అవుతాయని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము ఎక్కడికైనా సిద్ధమని నువ్వు చేసిన అన్యాయాలు,అక్రమాలపై చర్చించేందుకు సిద్ధమని మా అభిమాన నాయకులపై తప్పుడు కుతలు కుస్తే ప్రజలే బుద్ధి చెబుతారని ఘాటుగా హెచ్చరించారు మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాతంగి శైలజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బి పద్మ గోపి రెడ్డి స్వాతి గుండు అనురాధ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొల్లు లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి తిప్పిరిశెట్టి సుశీల రాజు కర్రీ శివా సుబ్బారావు నాగిరెడ్డి జయమ్మ నిమ్మాజీ దేవమణి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నారి రియో జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి ఆశీర్వదించిన
ఏఐసిసి సభ్యులు రాశీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 27




కల్మషం లేని గుణంతో ఉన్న రియో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని, ఆ దేవుడు చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు ఏఐసిసి సభ్యులు,దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు.మంగళవారం సూర్యాపేట మున్సిపల్ పరిధి 3వ వార్డు బీబీగూడెంలో జరిగిన పడిదల జానకి రాములు - మెర్సీలిల్లీ దంపతుల కుమారుడు రియో సామ్రాట్ మూడవ జన్మదిన వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రియో సామ్రాట్ భగవంతుడు ఇచ్చిన వరంతో సమాజానికి ఎంతో ఉపయోగ పడతాడని,ఆ విధంగా తలిదండ్రులు జానకి రాములు, మెర్సీలిల్లీలు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.జీవితంలో కొత్త ఆశలను, విజయాలను తీసుకురావాలి.రియో సదా సంతోషంగా ఉంటూ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా దీవిస్తున్నట్లు చెప్పారు.చిన్ననాటి నుంచి ఆయన కలలన్నీ నిజమై, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ పుట్టినరోజు వేడుకలు రియోకి చిరస్మరణీయంగా నిలిచి పోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పడిదల శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కల్వగిరి వెంకన్న,మాజీ కౌన్సిలర్ ధరావత్ రవి కుమార్,సర్వారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ దోసపాటి సరోజనమ్మ, గ్రేటర్ సిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొర్రా అరుణ్ అంబేద్కర్ గారు, చివేంల మండల నాయకులు లాలు నాయక్, పడిదల వెంకన్న, వేదాసు జనార్ధన్,కోడి సైదులు,బిక్షం నాయక్,టిఎన్జీఓ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్,టిఎన్జీఓ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యాం, ఉపాధ్యక్షులు బచ్చలకూరి శ్రీనాథ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అయోధ్య,తోట నర్సయ్య బొజ్జ ఎడ్వర్డ్,ఊటుకూరి రవీందర్,తల్లాడ చందన్, నాగభూషణం,బొజ్జ సంజయ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి!

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 27 తెలంగాణ పత్రిక:







రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ మహేందర్ రెడ్డిలతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియలను పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు,7 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసిసి టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు. మున్సిపల్ ఎన్నికలను కూడా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, నామినేషన్ ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పక్షపాతత్వం పాటించాలని తెలిపారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణీ







-బ్యాటరీ వీల్ చైర్స్ మరియు ఎలక్ట్రికల్ మోటార్ త్రీ వీలర్స్ బైక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 27:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సోమవారం రోజు తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగులకు సహాయ ఉపకరణములు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోల గాని వెంకటేష్ గౌడ్, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్స్ మరియు ఎలక్ట్రికల్ మోటార్ త్రి విల్లర్స్ బైక్స్ పంపిణీ చేశారు. అలాగే బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దివ్యాంగుల & వయోవృద్ధుల సాధికారక శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయూత అందించేందుకు నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమానికి మా మిర్యాలగూడ నియోజకవర్గ విద్యాధులు అందరి తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు..గడిచిన రెండున్నర సంవత్సరాలలో ప్రజా పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల ఆశీర్వాదాలు అందుకుంటున్నాము అని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు అందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అన్నల వారి ముందు ఉంటానని తెలియజేశారు..ఈ కార్యక్రమం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ కాంపౌండ్ కూల్చివేతపై అక్రమ నిర్మాణాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

-జెడ్పి మాజీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితా తిరుపతయ్య ఆగ్రహం

జోగులాంబగద్వాలజిల్లాప్రతినిధి(తెలంగాణపత్రిక)



జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్?ను అక్రమంగా కూల్చివేయడంపై మాజీ జడ్పీ ఛైర్?పర్సన్ సరితా తిరుపతయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె కూల్చివేత జరిగిన ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించి, మార్కెట్. సెక్రటరీ తో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, సొంత లాభం కోసం అక్రమ నిర్మాణాలకు తెరలేపడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరితా తిరుపతయ్య మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్ కాంపౌండ్ గోడను కూల్చివేసి, అక్కడ కొత్తగా షాపుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా గోడ కూల్చివేస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితలు ఉన్నారు...

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓలవిధులు అత్యంత కీలకము..!

-జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 27 తెలంగాణ పత్రిక:

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకమైనవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో ఆర్?ఓలకు, ఏఆర్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్?ఓలు, ఏఆర్ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ముగిసే వరకు అన్ని దశల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఎప్పటి కప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చే మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఆర్ఓలు, ఏ ఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలి

-మన ఓట్లు మనం వేసుకోక అగ్రకులాలను నిందించడం సరికాదు.....బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రజలది//జనవరి 27:(తెలంగాణ పత్రిక):-



ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీలు మున్సిపాలిటీలో అధిక శాతం కౌన్సిలర్ లుగా, ఛైర్మన్ లుగా ఎన్నికవాలనీ బీసీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీసీలంతా ఐక్యంగా ఉండి పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీ అభ్యర్థికి వేసి గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మన ఓట్లు మనం వేసుకోక అగ్రకులాలను నిందించడం సరికాదన్నారు.పార్టీల గొడుగు కింద ఉండి అగ్రకులాలకు ఓటు వేస్తే మన ఆత్మ గౌరవాన్ని అమ్ముకున్నట్టేనని, డబ్బులు ఉన్న అగ్రకులాలకి పార్టీల టికెట్ ఇస్తామంటే ఊరుకునేది లేదు. జనరల్ స్థానంలో కూడా బీసీలకు మా జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు టికెట్లు ఇవ్వాలని లేని పక్షంలో ఆయా పార్టీలను బొంద పెడతామని హెచ్చరిస్తున్నాం.

## నీటి సమస్య పరిష్కారం కొరకు సర్పంచ్ చర్యలు



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండలం తేదీ 27 జనవరి 2026

మండల పరిధిలోని నాగరాల గ్రామం మూడు సెంటర్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈరోజు గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్ ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ అమిత్ కుమార్ నాగరాల గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ముఖ్యంగా ఫస్ట్ సెంటర్ పార్క్ లో ఉన్నటువంటి బోరు నుండి నీళ్ల ట్యాంకి వరకు పైప్ లైన్ వేయడానికి మరియు రెండో సెంటర్ లో ఒక బోరు మరియు 7.5 హెచ్పి మోటార్ అలాగే మూడో సెంటర్లో ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను తీర్చడానికి చర్యలు చేపట్టారు. రాబోయే ఎండకాలం దృష్టిలో పెట్టుకొని ఇలాంటి నీటి సమస్య ఉండకుండా పకడ్బందీ ప్లాన్ తో ఎస్టిమేషన్స్ ప్రారంభించారు. అతి త్వరలో ఈ పనులు పూర్తి చేస్తామని గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్ పంచాయితీ కార్యదర్శి మధుగాని యాదగిరి తెలిపారు.


## వేములవాడ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 27, తెలంగాణ పత్రిక



కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీ ఇనుగాల పెద్ది రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి మరియు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ .చెన్నమనేని వికాస్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేదని, అభివృద్ధి పనులు జరిగాయంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తేనే కేంద్రం నుండి నిధులు వస్తాయని ప్రజలు గమనించాలని కోరారు.అదేవిధంగా, వేములవాడ పట్టణ అభివృద్ధికి పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్తును నిర్దేశించే కీలక ఎన్నికలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు




తెలంగాణపత్రిక) /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసిన సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నియమావళి అమలు, మున్సిపాలిటీ ఎన్నికల విధుల నిర్వహణ పై జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలుకు పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలు, ఆదేశాల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నందున ఆయా పోలీసు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు, గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడ్డ వారిని, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని ముందస్తుగా 5 లక్షలకు బైండోవర్ చేయాలి, వారిపై పూర్తి నిఘా ఉంచాలని సూచించారు. మున్సిపాలిటీ పరిదిలో లైసెన్స్ ఆయుధాలు స్వాధీనం చేసుకోవాలని తెలిపినారు. ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంగా పని చేయాలని కోరారు. ముందస్తుగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ తగిన ఏర్పాట్లు ఉన్నాయా లేవా అనేది తనిఖీ చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేయాలి క్రింది స్థాయి పోలీసు సిబ్బంది వరకు నియమావళి పట్ల అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. పోలింగ్ సామాగ్రిని సంభందిత అధికారుల పర్యవేక్షణలో గుర్తించి వాహనాల్లో తరలించాలి అని కోరారు, ఎన్నికల సామాగ్రికి పూర్తి భద్రత కల్పించాలి అన్నారు. ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల్లో పౌరులు నమ్మకం కలిగేలా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాల ద్వారా పౌరులకు, ఓటర్లకు ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించాలి అన్నారు. నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణా, నిషేధిత వస్తువుల రవాణా జరగకుండా జరగకుండా చూడాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా పోలీసు ఎన్నికల నిర్వహణ విభాగం ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.

**నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు..**

మున్సిపాలిటీ ఎన్నికలకు సంభందించి జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో బుధవారం రోజు నుండి నామినేషన్ ప్రక్రియ ఉన్నందున సంభందిత కార్యాలయ వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది, నామినేషన్ కేంద్రాల వద్ద అధికారి సూచనలు పాటించాలి, నిభందనల ప్రకారం నామినేషన్ వేసే అభ్యర్థులను కేంద్రం లోపలికి అనుమతించడం జరుగుతుంది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పోలీసు సూచనలు పాటించాలి, ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని ఎస్పీ నరసింహ తెలిపినారు.

## చిట్టుపోలు జనార్దన్ చిత్రపటానికి నివాళులు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 27:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో ఈరోజు సీతారాంపురంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టిపోలు వెంకటేశ్వర్లు తండ్రి చిట్టిపోలు జనార్దన్ కొద్ది రోజుల క్రింద వృద్ధాప్యంలో మృతి చెందారు, కాగా ఈరోజు వారి దిశదినకర్మ వారి స్వగృహం నందు నిర్వహించారు. ఇట్టి దిశదినకర్మకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై జనార్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జనార్దన్ మృతి పట్ల కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, పెద్ది శీను కోలా రామస్వామి, పునాటి లక్ష్మీనారాయణ, ఎర్ర శీను, కొమ్ము వెంకటేశ్వర్లు, ధైర్య వెంకటేశ్వర్లు, బంటు దుర్గయ్య, రావూరి శ్రీను, దుర్గాప్రసాద్, కందుల నాగిరెడ్డి, దోనేటి సైదులు, సైదిరెడ్డి, సైదాచారి, కాతోజు వినోద్ కుమార్, బి.యన్ నాయుడు, సచిన్, మండలోజు సైదాచారి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

-బిఆర్ఎస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్

హుజురాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక)




ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుకున్న స్థాయిలో ఆదరణ లేదని, జమ్మికుంట మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నెరవేర్చడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కెడిసిసి మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ ఎంపిపి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్,రమేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

తెలంగాణపత్రిక) /సూర్యాపేట కలెక్టరేట్





రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 116 మున్సిపల్, 7 కార్పొరేషన్ల కు ఎన్నికలు నిర్వహించు సందర్భంగా మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలు, స్టేషనరీ, సంబంధిత ఫారాలు, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ప్రింటింగ్, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లు, వీడియోగ్రఫీ, బ్యాలెట్ బాక్స్ లు తరలింపు అన్ని ఏర్పాట్లు అధికారులు చూసుకోవాలని అలాగే నామినేషన్ కేంద్రాలలో 100 మీటర్ల దూరం ఖచ్చితంగా పాటించాలని అవసరమైతే సిబ్బందికి మరోసారి శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే నరసింహ,జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రమాదేవి, బి శ్రీనివాస్, నాగరాజు, రామచంద్రరావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ కేంద్రాలను సిద్ధం చేయాలి





-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తెలంగాణపత్రిక)/ సూర్యాపేట ప్రతినిధి



ఈనెల 28 నుండి 30 వరకు (బుధ, గురు, శుక్ర) మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు వార్డులకు కలిపి ఒక నామినేషన్ కేంద్రాన్ని, ఒక ఆర్వోను ఏర్పాటు చేయాలని అలాగే 48 వార్డులకు గాను 16 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నామినేషన్ కేంద్రాల్లో ఆర్వో ముందు 3 ఖాళీ కుర్చీలను మాత్రమే ఉంచాలని ఇతరులను లోపలికి రానివ్వకూడదని, నామినేషన్ కేంద్రంలో లైట్లు, ఫ్యాన్లు, ట్రంక్ బాక్స్ ఉంచుకోవాలని అలాగే ఒక కంప్యూటర్ సిస్టం ఉంచుకొని నామినేషన్ వేసిన అభ్యర్థుల డేటాను వెంటనే అప్లోడ్ చేయాలని విధులు నిర్వహించు ప్రతి ఒక్క ఉద్యోగికి ఐడెంటి కార్డులు ఇవ్వాలని పోలింగ్ కేంద్రాల్లో 100 మీటర్ల డిస్టెన్స్ పాటించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ ఈఈ కిరణ్, టిపిఓ సోమయ్య, డిఇ సత్యరావు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.